విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు
బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ
స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా
రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్
చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 14 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | 25 గురువారం ఏప్రియల్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE -14 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 25 THUSDAY APRIL 2024 | PAGES : 8 | Rs :2-00

# జగన్ పాలనలో దేవాలయాలకు రక్షణ లేదు: చంద్రబాబు

నెల్లిమర్ల: జగన్ పాలనలో దేవాలయాలకు రక్షణ లేకుండా పోయిందని తెదేపా అధినేత చంద్రబాబు మండిపడ్డారు. జగన్.. ఉత్తరాంధ్ర ద్రోహిగా మిగిలారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇస్తాం.. అధికారంలో వచ్చిన వెంటనే మెగా డీఎస్సీపైనే తొలి సంతకం చేస్తానని హామీ ఇచ్చారు. విజయనగరం జిల్లా నెల్లిమర్లలో తెదేపా, జనసేన నిర్వహించిన ఉమ్మడి ప్రచార సభలో చంద్రబాబు మాట్లాడారు. రూ. 4వేలు చొప్పున వృద్ధాప్య పింఛను ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటి వద్దే అందిస్తామని ప్రకటించారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ ఏదో ఒక నాటకం ఆడటం జగన్‌కు అలవాటుగా మారిందని, ఈసారి గులకరాయి డ్రామా ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. "నెల్లిమర్లలో కొండలన్నీ వైకాపా అనకొండ మింగిసింది. మేం వచ్చిన వెంటనే ఉత్తరాంధ్ర, సుజల ప్రవంతి పూర్తి చేస్తాం. అతిపెద్ద ఇండస్ట్రియల్ హబ్‌గా ఈ ప్రాంతం తయారవుతుంది. మా సభలకు వస్తున్న స్పందన చూసి వైకాపా నేతల్లో ఆందోళన మొదలైంది. ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా వైకాపా నేతలకు డిపాజిట్లు రావు. వైకాపా పాలనలో 160 దేవాలయాలపై దాడులు చేశారు. ఈ ఐదేళ్లలో ఉత్తరాంధ్రకు ఒక్క ప్రాజెక్టు తెచ్చారా? ఒక్క సాగునీటి ప్రాజెక్టు పూర్తి చేశారా? ఉత్తరాంధ్ర బాగు కోసమే భోగాపురం



విమానాశ్రయం తెచ్చాం. మేం ఉంటే భోగాపురం ఎయిర్‌పోర్టు ఇప్పటికే పూర్తయ్యేది" అని చంద్రబాబు అన్నారు.

**పింఛన్లు ఇంటివద్దే ఇచ్చేలా ఆదేశించండి: ఈసీకి చంద్రబాబు లేఖ**

పింఛన్‌దారులకు మే నెల పింఛను వారి ఇంటి వద్దే ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘానికి తెదేపా అధినేత చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు చంద్రబాబు రాసిన లేఖను ఆ పార్టీ నేత, మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ ఈసీకి అందజేశారు. పింఛన్ల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఏర్పాట్లు చేసినట్లు కనిపించలేదని లేఖలో పేర్కొన్నారు. "ఏప్రిల్ నెలలో ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులను అడ్డుపెట్టుకొని పింఛన్ దారులను జగన్ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసింది. పింఛను పంపిణీకి సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో దాదాపు 33 మంది వృద్ధులు ఎండవేడి తట్టుకోలేక మృతి చెందారు. వైకాపా దుర్మార్గపు ఆలోచనలతో, రాజకీయ ప్రయోజనాల కోసం వారి జీవితాలతో ఆడుకోవడం సరికాదు. జవహర్‌రెడ్డి.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉండి.. జగన్ రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చే విధంగా వ్యవహరిస్తున్నారు"అని లేఖలో పేర్కొన్నారు. "మే నెల పింఛన్ పంపిణీకి ఇంకా ఐదు రోజులే సమయం ఉంది. గ్రామస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నందును ఇంటింటికీ పింఛను పంపిణీని రెండు రోజుల్లో పూర్తిచేసే అవకాశం ఉందన్నారు. ఇంటి వద్దనే పింఛను పంపిణీ జరుగుతుందున్న సమాచారాన్ని లబ్ధిదారులకు చేరవేయాలని కోరారు. పింఛన్లు ఇవ్వకుండా ఈ అంశాన్ని ప్రతిపక్షాలపై నెట్టాలని చూస్తున్నారు. 62వేల మంది వాలంటీర్లతో రాజీనామా చేయించి.. ఇప్పుడు వారిని పోలింగ్ ఏజెంట్లుగా నియమించేందుకు వైకాపా కుట్ర పన్నుతోంది. ఈసీకి ఉన్న అపరిమిత అధికారాలను ఉపయోగించి.. వాలంటీర్లుగా చేసిన వారు పోలింగ్ ఏజెంట్లుగా ఉండకుండా ఆదేశాలు ఇవ్వాలి"అని ఈసీని కోరారు.

# సొంత అభ్యర్థికి వ్యతిరేకంగా 'కాంగ్రెస్' ప్రచారం.. ఎందుకంటే!



జైపుర్: దేశంలో ఎన్నికలు కొనసాగుతున్నవేళ తమ అభ్యర్థుల తరఫున ఆయా పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. కానీ, రాజస్థాన్‌లో మాత్రం తమ పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా కాంగ్రెస్ జోరుగా ప్రచారం చేస్తోంది. తమ అభ్యర్థికి ఓటు వేయొద్దంటూ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేపట్టింది. ఇంతకీ హస్తం పార్టీ ఇలా చేయడానికి కారణమేమిటంటే..రాజస్థాన్‌లోని బన్స్వారా- దుంగార్పూర్ నియోజకవర్గంలో ఎక్కువమంది గిరిజనులు నివసిస్తున్నారు. ఈ స్థానంలో అభ్యర్థుల ఖరారుపై కసరత్తు చేసిన కాంగ్రెస్.. అరవింద్ దామోర్‌ను నిలబెట్టింది. ఆ తర్వాత భారత్ ఆదివాసీ పార్టీ అభ్యర్థి రాజ్‌కుమార్ రోట్‌కు తమ మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకుంది. అయితే, ఈ నిర్ణయాన్ని నామినేషన్ల ఉపసంహరణ చివరితేదీకి ఒక రోజు ముందు తీసుకొంది. బీఏపీకి మద్దతిస్తూ పార్టీ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండాలని తమ అభ్యర్థి అరవింద్‌కు తెలియజేసింది. నామినేషన్‌ను వెనక్కి తీసుకుంటానని చెప్పిన ఆయన.. ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి కనిపించకుండా పోయారు. గడువు పూర్తయిన అనంతరం మీడియా ఎదుట ప్రత్యక్షమైన అరవింద్ ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. భాజపా- కాంగ్రెస్ కూటమి మధ్య పోటీ ఉండగా.. దామోర్ రాకతో త్రిముఖ పోటీ నెలకొంది. ఆయన కాంగ్రెస్ ఓట్లను చీల్చే అవకాశం ఉంది. తద్వారా కాషాయ పార్టీకి లబ్ధి చేకూరవచ్చు. దీంతో అతడికి వ్యతిరేకంగా హస్తం పార్టీ ప్రచారం ప్రారంభించింది. తమ అభ్యర్థికి కాకుండా బీఏపీ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రజలను కోరుతోంది. ఈ ప్రాంతంలో మహేంద్రజిత్ సింగ్ మాలవీయను భాజపా ఎన్నికల బరిలోకి దింపింది. అరవింద్ నిర్ణయంతో ఈ ప్రాంతంలో ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి.

# ఏపీలో మాఫియాల స్వైర విహారం: కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్



విశాఖపట్నం: ఏపీ అభివృద్ధికి అన్ని రకాలుగా కేంద్రం సహకరిస్తుంటే ఇక్కడ అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వం మాత్రం లెక్కకు మించి అప్పులు చేసిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. విశాఖలో మేధావులతో జరిగిన సమావేశంలో ఎన్డీయే కూటమి ఎంపీ అభ్యర్థి భరత్, ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కూడా వైకాపా ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. "వైకాపా ప్రభుత్వం మొత్తం రూ. 13.50లక్షల కోట్ల అప్పులు చేసి.. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తిపై రూ. 2లక్షల రుణభారం మోపింది. ఖాజానా ఖాళీ చేసి పన్నుల భారం ప్రజల మీద వేసింది. రాష్ట్రాన్ని, విశాఖను డ్రగ్స్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌గా మార్చింది. ల్యాండ్, హ్యూమన్ ట్రాఫికింగ్, మైనింగ్ మాఫియాలు రాష్ట్రంలో స్వైర విహారం చేస్తున్నాయి. జగన్ ప్రభుత్వం అవినీతి ఆరోపణలతో పూర్తిగా కూరుకుపోయింది. ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అభివృద్ధికి భరోసా కల్పిస్తుంది. కాంగ్రెస్ విస్మరించిన తెలుగు బిడ్డ పీవీ నరసింహారావుకు భారతరత్న ఇచ్చి తెలుగువారిపై ఉన్న గౌరవాన్ని ఎన్డీయే ప్రభుత్వం చాటి చెప్పింది. వచ్చే ఐదేళ్లలో దేశంలో జమిలి ఎన్నికలకు పూర్తిస్థాయిలో చర్యలు చేపడతాం"అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

# వైఎస్ఆర్‌ను తిట్టిన బొత్స.. జగన్‌కు తండ్రి సమానులా?: షర్మిల



అమరావతి: మంత్రి బొత్స సత్యనారాయణ తనకు తండ్రి సమానులంటూ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డిపై బొత్స ఎన్నో విమర్శలు చేశారని గుర్తు చేశారు. "అసెంబ్లీలో వైఎస్ఆర్‌ను బొత్స సత్యనారాయణ తిట్టారు.. తాగుబోతు అన్నారు. జగన్‌కు ఉరిశిక్ష వేయాలని వ్యాఖ్యానించారు. విజయమ్మను సైతం అవమాన పరిచారు. అలాంటి బొత్స జగన్‌కు తండ్రి సమానులు అయ్యారు. జగన్ కేబినెట్‌లో ఉన్నవాళ్లంతా వైఎస్ఆర్‌ను తిట్టినవాళ్లే. వాళ్లంతా అతడికి తండ్రులు, అక్కలు, చెల్లెళ్లు. నిజంగా ఆయన కోసం పనిచేసిన వాళ్లు మాత్రం ఏమీ కారు. ఆయన కోసమే పనిచేసి గొడ్డలి పోటుకు గురైె వాళ్లూ ఏమీ కారు. వైఎస్ఆర్‌సీపీ పార్టీలో వైఎస్ఆర్ లేరు. వై అంటే వైవీ సుబ్బారెడ్డి.. ఎస్ అంటే సాయిరెడ్డి.. ఆర్ అంటే రామకృష్ణారెడ్డి" అని షర్మిల వ్యాఖ్యానించారు.

# ఎన్నికల కోసం ఎల్లలు దాటి.. స్వదేశానికి వేల మంది ఎన్నారైలు!

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల పండగలో భాగస్వామ్యం అయ్యేందుకు ప్రవాస భారతీయులు ఉత్సాహం చూపుతున్నారు. ముఖ్యంగా కేరళ నుంచి విదేశాలకు వెళ్లినవారిలో..వేల మంది స్వదేశీ బాట పట్టారు. ఇందుకోసం ప్రత్యేక విమానాలను ఆశ్రయిస్తున్నారు. గత రెండు రోజుల్లోనే దాదాపు 22వేలకు పైగా ఎన్నారై లు కేరళకు వచ్చినట్లు అంచనా. పోలింగ్ తేదీ నాటికి ఈ సంఖ్య భారీగా పెరగనున్నట్లు తెలుస్తోంది. కేరళలో మొత్తం 20 స్థానాలకు ఏప్రిల్ 26న పోలింగ్ జరగనుంది. కేరళ నుంచి లక్షల మంది గల్ఫ్ దేశాలకు వెళ్తుంటారు. రాష్ట్ర ఎన్నికల సంఘం గణాంకాల ప్రకారం.. రాష్ట్రంలో ఎన్నారై ఓటర్లుగా 89,839 మంది నమోదు చేసుకున్నారు. కోజికోడ్ (సుమారు 36వేలు), మళప్పురం (15వేలు), కన్నూర్ (13వేలు)తోపాటు పళక్కడ్, వయనాడ్, వడకర ప్రాంతాల్లో అత్యధికంగా ఉన్నారు. వీరిని పోలింగ్‌లో భాగస్వామ్యం చేసేందుకు రాజకీయ పార్టీలు విదేశాల్లోనూ ప్రచారం చేశాయి. రాష్ట్రంలో కీలకమైన వటకర స్థానం నుంచి పోటీ చేస్తోన్న యూడీఎఫ్ నేత షఫీ పరంబిల్, గల్ఫ్ దేశాల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. స్వదేశానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేరళలో అన్ని ఎన్నికల సమయాల్లో 'ఓట్ ఫ్లైట్స్' అనేవి సర్వసాధారణం. విదేశాల్లో స్థిరపడినవారిని తీసుకువచ్చేందుకు రాజకీయ పార్టీలు ప్రయత్నాలు చేస్తుంటాయి. గతంతో పోలిస్తే ఈసారి భారీ సంఖ్యలో ఎన్నారైలు వస్తున్నట్లు అంచనా. గత రెండు రోజుల్లో 22వేల మంది స్వస్థలాలకు రాగా.. పోలింగ్ తేదీ నాటికి ఈ సంఖ్య మరింత పెరగనున్నట్లు తెలుస్తోంది. ఇలా వచ్చేవారి కోసం 12 చార్టర్డ్ విమానాలు కూడా అందుబాటులో ఉంచినట్లు సమాచారం. స్వదేశానికి తీసుకువచ్చేందుకుగాను వివిధ రాజకీయ పార్టీలకు అనుబంధంగా ఉన్న ప్రవాస భారతీయ సంఘాలు ప్రయత్నాలు చేస్తుంటాయి. ట్రావెల్ ఏజెన్సీలతో ముందుగానే సంప్రదింపు జరిపి విమాన టికెట్లలో రాయితీ కల్పించేందుకు కృషి చేస్తాయి. కొందరికి ఉచితంగా ప్రయాణ టికెట్లను సమకూర్చేందుకు పార్టీలు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇదిలాఉంటే, లోక్‌సభ ఎన్నికల రెండో దశ పోలింగ్‌లో భాగంగా 13 రాష్ట్రాలు/కేంద్రపాలిత



ప్రాంతాల్లో 89 లోక్‌సభ నియోజకవర్గాలకు ఏప్రిల్ 26న పోలింగ్ జరగనుంది. ఇందులో కేరళలో మొత్తం 20 స్థానాలకు ఒకే రోజు పోలింగ్ నిర్వహించనున్నారు. రాష్ట్రంలో కీలకమైన లోక్‌సభ స్థానాల్లో ఒకటైన వడకరలో యూడీఎఫ్ నేత షఫీ పరంబిల్, సీపీఎం అభ్యర్థి కేకే శైలజల మధ్య తీవ్ర పోటీ నెలకొంది.

# ఇకనైనా వైకాపా కండువాలు తీసి డ్యూటీ చేయాలి



విజయవాడ: వైకాపాకు కొమ్ము కాస్తున్న పోలీసులు ఇకనైనా పార్టీ కండువాలు తీసి డ్యూటీ చేయాలని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమా హితవు పలికారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలతో తనను అక్రమ కేసులో ఇరికించే యత్నం చేసిన సీపీపై ఎన్నికల సంఘం తీసుకున్న చర్యలు చూసైనా ఇతర అధికారుల్లో మార్పు రావాలని అన్నారు. వైకాపా పరిధిలో కాకుండా తాము ఈసీ పరిధిలో ఉన్నామని పోలీసులు గుర్తించాలని తెలిపారు. విజయవాడ సెంట్రల్‌లో ఏసీపీ, సీఐలు వెలంపల్లి కనుసన్నల్లో నడుస్తున్నారని విమర్శించారు. వీరిపైనా చర్యలు కోరుతూ ఈసీకి ఫిర్యాదు చేస్తున్నామన్నారు. సెర్ప్ సీఈవో మురళీధర్‌రెడ్డిని తక్షణమే విధుల నుంచి తప్పించి మే 1న ఇంటి వద్దే ఫించన్లు పంపిణీ చేసేలా మార్గం సుగమం చేయాలని బొండా ఉమా డిమాండ్ చేశారు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు పని చేయాలని తెలిపారు. సజ్జల చెప్పారని తమపై తప్పుడు కేసులు పెడతామంటే కుదరదని హెచ్చరించారు.

# సంపద పంచుతారంటూ మోదీ ఆరోపణలు.. రాహుల్ క్లారిటీ



దిల్లీ: లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టోలో 'దేశవ్యాప్తంగా సామాజిక-ఆర్థిక సర్వే' హామీ రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. ప్రజల వద్ద ఉన్న బంగారంతో సహా సంపద మొత్తం సర్వే చేసి అందరికీ సమానంగా 'పునఃపంపిణీ' చేస్తామని కాంగ్రెస్ చెబుతోందంటూ ప్రధాని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దీంతో ఈ అంశం తీవ్ర వివాదాస్పదమైంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దీనిపై స్పందిస్తూ తమ హామీపై క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. దిల్లీలో జరిగిన పార్టీ సామాజిక న్యాయ సమ్మేళన్ కార్యక్రమంలో రాహుల్ ఈ వివాదాన్ని ప్రస్తావించారు. "ఈ సర్వే అనంతరం చర్యలు తీసుకుంటామని మేం చెప్పలేదు. కేవలం ఈ దేశంలో ఎంతమందికి అన్యాయం జరిగిందనేదాన్ని తెలుసుకునేందుకే సర్వే చేస్తామని అంటున్నాం. అన్యాయం గురించి నేను మాట్లాడగానే ప్రధాని మోదీ ఎలా స్పందించారో చూడండి. దేశాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్నామంటూ మాపై నిందలు వేస్తున్నారు. కానీ ఈ సర్వేతో అసలు సమస్య ఏంటో, ఎక్కడుందో అర్థమవుతుంది. దేశభక్తులం అని చెప్పుకొనేవారు.. సామాజిక-ఆర్థిక సర్వేతో కూడిన కులగణనకు భయపడుతున్నారు" అని రాహుల్ దుయ్యబట్టారు. కులగణనను ఏ శక్తీ ఆపలేదని, వచ్చే ఎన్నికల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమ తొలి నిర్ణయం దీని మీదే ఉంటుందని చెప్పారు. ఈ దేశంలో అన్యాయానికి గురైన 90శాతం మందికి న్యాయం కల్పించడమే తమ జీవిత ధ్యేయమని తెలిపారు. ప్రధాని మోదీపై రాహుల్ మరోసారి విమర్శలు గుప్పించారు. ప్రధాని తన బిలియనీర్ స్నేహితులు తీసుకున్న రూ. 16లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారని ఆరోపించారు. దేశం ఎప్పటికీ ఆయనను క్షమించదని అన్నారు. "రూ. 16లక్షల కోట్లు.. ఈ డబ్బుతో 16 కోట్ల మంది యువతకు ఏడాదికి లక్ష జీతంతో ఉద్యోగాలు ఇవ్వొచ్చు. 16 కోట్ల మంది మహిళలకు ఏడాదికి రూ. లక్ష ఇస్తే వారి జీవితాలు మారిపోయేవి. ఇదే రుణమాఫీ రైతులకు చేస్తే ఎన్నో ఆత్మహత్యలను అరికట్టేవాళ్లం. ఈ డబ్బుతో దేశం మొత్తానికి 20 ఏళ్ల పాటు రూ. 400లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వొచ్చు. దేశ పౌరుల బాధలు తీర్చడానికి బదులు.. ప్రధాని తమ స్నేహితులకు లాభం చేకూర్చారు" అని రాహుల్ మండిపడ్డారు.

# 62వేల మంది వాలంటీర్లు రాజీనామా చేశారు..

## కోర్టుకు తెలిపిన ఈసీ న్యాయవాది




అమరావతి: ఏపీలో వాలంటీర్ల రాజీనామాల పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఎన్నికలు ముగిసే వరకు రాజీనామాలను ఆమోదించవద్దని భారత చైతన్య యువజన పార్టీ పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ పిటిషన్‌లో కోరారు. ఇప్పటి వరకు 62వేల మంది రాజీనామా చేశారని, 900 మందిపై చర్యలు తీసుకున్నామని ఎన్నికల కమిషన్ తరఫు సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ కోర్టుకు తెలిపారు. వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచామని చెప్పారు. రాజీనామాలు ఆమోదిస్తే వారంతా వైకాపాకు అనుకూలంగా ఉంటారని పిటిషనర్ తరఫు న్యాయవాది ఉమేశ్‌చంద్ర వాదించారు. ఆర్టికల్ 324 ప్రకారం ఈసీకి విస్తృత అధికారాలు ఉన్నాయని, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపేందుకు ఆ అధికారాలు వినియోగించవచ్చని తెలిపారు. పిటిషనర్ వాదనలపై కౌంటరు దాఖలు చేయాలని ఈసీని ఆదేశిస్తూ తదుపరి విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.

# ఎడిటోరియల్

## పొరుగున మరో సవాలు

ఆదివారం మాల్దీవుల్లో జరిగిన పార్లమెంటరీ ఎన్నికల ఫలితాల సరళి చూశాక భారత్‌కు పొరుగున మరో సవాలు తప్పేలా లేదు. చైనా అనుకూల దేశాధ్యక్షుడు మొహమ్మద్ ముయిజుకూ, ఆయన సారథ్యంలోని పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ (పీఎన్‌సీ)కీ అఖండ విజయం అందుతున్నట్టు తొలి వార్తల్లోనే తేలిపోయింది. పార్లమెంట్ 'మజ్లిస్'లోని మొత్తం 93 స్థానాల్లో 90చోట్ల పీఎన్‌సీ పోటీ చేసింది. 72 శాతం పోలింగే నమోదైన ఈ ఎన్నికల్లో సోమవారం ఉదయానికే ఫలితాలు వెల్లడైన 86 సీట్లలో 66 ఆ పార్టీయే గెలిచింది. సభలో మూడింట రెండు వంతులకు మించి మెజారిటీ సాధించింది. ఫలితాల అధికారిక ధ్రువీకరణకు మరో వారం పట్టవచ్చు. మే తొలివారానికి కొత్త సభ కొలువు తీర వచ్చు. అసలే భారత వ్యతిరేకిగా ముద్రపడ్డ ప్రెసిడెంట్ ముయిజు ఇక పార్లమెంట్ సాక్షిగా భారత వ్యతిరేక విధానాలను ముమ్మరం చేసేందుకు వీలు చిక్కింది. ఇదే ఇప్పుడు ఆందోళన రేపుతోంది. నలభై అయిదేళ్ళ ముయిజు గత సెప్టెంబర్‌లో దేశాధ్యక్షుడిగా ఎన్నికై, నవంబర్‌లో పదవి చేపట్టినప్పటి నుంచి ఈ పొరుగు దేశం చైనా వైపు మొగ్గుతోంది. అయితే, కార్యనిర్వాహక వ్యవస్థకు మించి పార్లమెంట్‌కే పర్యవేక్షక అధికారాలు ఉంటాయి గనక తాజా పార్లమెంటరీ ఎన్నికలకు ముందు వరకు పరిస్థితి కొంత నయం. ముయిజుకు ముందు అధ్యక్షుడైన ఇబ్రహీమ్ మొహమ్మద్ సోలిహ్ సారథ్యంలోని మాల్దీవియన్ డెమోక్రాటిక్ పార్టీ (ఎండీపీ)దే ఇప్పటి దాకా పార్లమెంట్‌లో ఆధిక్యం. ఆ పార్టీకి 41 మంది సభ్యులుండేవారు. ఇక, ముయిజు తాలూకు పార్టీయేమో సభలో మైనారిటీ కూటమిలో భాగం. అందువల్ల నిరుడు ముయిజు అధ్యక్షుడైనా తాననుకున్న విధాన నిర్ణయాల అమలుకు తగిన మెజారిటీ సభలో లేకపోయింది. ప్రాంతీయంగా బలమైన శక్తి, సాంప్రదాయికంగా మాల్దీవుల హితైషి అయిన భారత్ పట్ల ఆయన వ్యతిరేకత తెలిసిందే. ఆ భారత వ్యతిరేక విధానాలకు ఎండీపీ ఆధిక్యంలోని పార్లమెంట్ అడ్డుపడుతూ వచ్చింది. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన పార్టీకి మెజారిటీ వచ్చింది. ఇప్పటి దాకా మెజారిటీలో ఉన్న ఎండీపీ డజను సీట్లకే పరిమితమై, ఘోరంగా ఓడింది. ఇక విధాన నిర్ణయాల్లో విశ్వరూపం చూపడానికి ముయిజుకు అడ్డుండదు. మాల్దీవుల్లో బస చేసిన భారత సైనికులను వెనక్కి పంపిస్తానని వాగ్దానం చేసి, 2023లో ముయిజు అధ్యక్ష పీఠం ఎక్కారు. దేశ పార్లమెంట్ సహకారం లేక ఇప్పటి దాకా అది ఆగింది. ఇకపై ఆయనను ఆపడం కష్టమే. అధ్యక్ష పదవి చేపట్టిన వెంటనే ఆయన చైనా వెళ్ళి, ఆ దేశాధినేతను కలిసొచ్చారు. వస్తూనే, పేరెత్తకుండా పరోక్షంగా భారత్‌పై విమర్శలు సంధించారు. అప్పటి నుంచి ముయిజు కీలకమైన అనేక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కాంట్రాక్టుల్ని చైనా ప్రభుత్వ రంగ సంస్థలకు కట్టబెడుతూ వచ్చారు. అలా చైనాతో ఆర్థిక సహకారాన్ని పెంపొందించుకోవాలన్నది ఆలోచన. దానికి తాజా ఎన్నికలను ఓ పరీక్షగా పరిశీలకులు భావించారు. తాజా విజయంతో ఆయనకు అడ్డంకులన్నీ తొలగిపోయినట్టే. మానవతావాద కార్యకలాపాల నిమిత్తం ద్వీపదేశంలో ఉన్న భారత సైనికులను తిప్పి పంపడమే ఆయన తక్షణ అజెండా అయితే ఆశ్చర్యం లేదు. దీనికి తోడు ఎన్నికల ఫలితాలు వచ్చిందే తడవుగా... మాల్దీవులతో సమగ్ర, వ్యూహాత్మక సహకార భాగస్వామ్యాన్ని నిరంతరం పటిష్ఠం చేసుకోవాలని చూస్తున్నట్టు చైనా సోమవారం ప్రకటించింది. అది గమనార్హం. భూమధ్యరేఖ వెంట దాదాపు 800 కి.మీలలో ఒకదానికొకటి విసిరేసినట్టుగా ఉన్న 1,192 చిన్న చిన్న పగడపు దీవుల సముదాయం మాల్దీవులు. భూతాపంతో సముద్రమట్టం పెరిగితే, పెను ముప్పులో పడే దేశాల్లో ఒకటి. చిరు ద్వీపదేశమే అయినా, హిందూ మహాసముద్రంలో వ్యూహాత్మక భద్రతా కారణాల రీత్యా భారత్‌కు కీలకమైనది. ఆది నుంచి ఆ దేశంతో మనది స్నేహబంధమే. ఆర్థికంగా, హార్దికంగా ఆ బంధం కాలపరీక్షకూ నిలిచింది. మచ్చుకు గత ఏడాది ఆఖరు నాటికి భారత్‌కు 400.9 మిలియన్ డాలర్ల మేర మాల్దీవులు ఋణపడివుంది. ముయిజు వచ్చాక సంబంధాలు కొంత దెబ్బతిన్నాయి. అయినా, భారత్ ఇప్పటి దాకా సంయమన ధోరణితో వ్యవహరిస్తూ వచ్చింది. ఎన్నికల కోసమో, మరేమో కానీ... ముయిజు సైతం గత నెలలో కొంత తగ్గినట్టు కనిపించారు. మాలేకు ఢిల్లీ ఆర్థిక సహాయాన్ని ప్రస్తావిస్తూ, మాల్దీవులకు అత్యంత సన్నిహిత మిత్రదేశంగా భారత్ కొనసాగుతుందన్నారు. కానీ, పార్లమెంటులో దక్కిన తాజా ఆధిక్యంతో ఆయన రేపు దూకుడుగా వ్యవహరించడం ఖాయమనిపిస్తోంది. అప్పుడు భారత్‌కు సిసలైన సంకటం తప్పదు. ఇప్పటికే పొరుగున... ఉత్తరాన నేపాల్, దక్షిణాన శ్రీలంక, పశ్చిమాన పాకిస్తాన్... ఇలా అన్నీ చైనా అనుకూల వైఖరిని అనుసరిస్తున్న పరిస్థితి. ఆ జాబితాలో మాల్దీవులూ చేరింది. అవినీతి ఆరోపణలతో... చైనా అనుకూల మాజీ అధ్యక్షుడు అబ్దుల్లా యమీన్‌కు 11 ఏళ్ళ జైలు శిక్ష పడడంతో ప్రతినిధిగా నిలబడ్డ ముయిజు అధ్యక్షుడయ్యారు. ఈసారి యమీన్ మద్దతు లేకున్నా పార్లమెంటరీ ఎన్నికల్లో కూటమిని గెలిపించారు. ఆదివారం ఎన్నికల్లోనూ ఓట్ల కోసం భౌగోళిక రాజకీయాలే పార్టీలకు చోదకమయ్యాయి. మాల్దీవుల విస్తారమైన సముద్రజల సరిహద్దులను గస్తీ కాయడం కోసం భారత్ గతంలో ఓ విమానం అందించింది. అలాంటి 3 విమానాల్ని నడుపుతున్న భారత సైనికుల్ని ఉపసంహరించుకోవాలన్నది డిమాండ్. కొత్త సర్కార్ డిమాండ్‌ను భారత్ పరిగణించక తప్పదు. ఈ పరిస్థితుల్లో ఢిల్లీ ఇక ఎంత మాత్రమూ అలసత్వం వహించడానికి వీలు లేదు. దౌత్య నైపుణ్యానికి పదును పెట్టాలి. భౌగోళిక రాజకీయాల్లో కీలకమైన మాలేతో సంబంధాల మెరుగుదలకు ప్రయత్నించాలి. విదేశాంగ విధానంలో గొప్పలంటూ జబ్బలు చరుచుకుంటున్న పాలకులు పొరుగు దేశాల్ని

# రిజర్వేషన్లు రద్దు, మతం ఆధారంగా విభజించడం జరగదు..



న్యూఢిల్లీ : 2024 పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రచారంలో బిజీబిజీగా పాల్గొంటున్నారు. ఈ క్రమంలో తనదైన శైలిలో విపక్షాలపై విమర్శలు కురిపిస్తున్నారు. ఇందులో భాగంగా ఇవాళ (మంగళవారం) రాజస్థాన్‌లోని టోంక్- సవాయి మాధోపూర్‌లో జరిగిన మీటింగ్ లో మోడీ.. కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు కురిపిస్తున్నారు. జమ్మూ అండ్ కాశ్మీర్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఉంటే.. నేటికి అక్కడ జవాన్లపై రాళ్ల దాడులు కొనసాగుతునే ఉండేవి అన్నారు. ప్రజలు మెచ్చిన బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి ప్రస్తుతం అక్కడ ప్రశాంత వాతావరణం తీసుకొచ్చిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. ఇక, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే మన సైనికులకు వన్ ర్యాంక్ వన్ పెన్షన్ అమలు జరిగేది కాదని నరేంద్ర మోడీ అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే దేశంలో ఎక్కడో ఒక చోట బాంబు పేలుళ్లు జరిగేవన్నారు. రాజస్థాన్ లో వరుస పేలుళ్ల నిందితులను కాంగ్రెస్ కాపాడి పాపానికి పాల్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే అవినీతికి కొత్త మార్గాలను అన్వేషిస్తుంది.. కాంగ్రెస్ హయాంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాలు రాజస్థాన్ నెంబర్-1 స్థానంలో ఉందని ఎద్దేవా చేశారు. అలాగే, తనకు దేశ ప్రజలందరి ప్రేమ, ఆశీస్సులు, ఉత్సాహం లభించాయని ప్రధాని మోడీ చెప్పారు. ఈ రోజు హనుమాన్ జయంతి శుభ సందర్భంగా.. ప్రతి ఒక్కరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని నరేంద్ర మోడీ వెల్లడించారు. కాగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దళితులు, వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను విచ్ఛిన్నం చేసి వారి ప్రత్యేక ఓటుకు ప్రత్యేక రిజర్వేషన్లు ఇవ్వాలని కోరుకున్నారని ప్రధాని మోడీ తెలిపారు. అయితే, రాజ్యాంగం దానికి పూర్తిగా వ్యతిరేకం అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులకు బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ హక్కును మత ప్రాతిపదికన ముస్లింలకు ఇవ్వాలని ఇండియా కూటమి కోరుతుంది.. కాంగ్రెస్ చేస్తున్న ఈ కుట్రలకు.. దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులకు రిజర్వేషన్లు రద్దు చేయడం గానీ, మతం ఆధారంగా విభజించడం గానీ కుదరదు అని ప్రధాని మోడీ తెలిపారు.

# ఉచిత పథకాలకు పార్టీలు స్వస్తి పలకాలి

దిల్లీ: తగిన ఆర్థిక వనరులు లేకుండా ఉచిత పథకాలను ప్రకటించే పద్ధతికి రాజకీయ పార్టీలు స్వస్తి పలకాలని మాజీ ఉ పరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో పెద్దపెద్ద వాగ్దానాలు చేసే పార్టీలు, వాటి అమలుకోసం ఆర్థిక వనరులను ఎలా సమీకరిస్తాయనేది కూడా చెప్పాలని హితవుపలికారు. ప్రజలు కూడా దీనిపై ప్రశ్నించాలని కోరారు. పద్మవిభూషణ్ పురస్కారం అందుకున్న సందర్భంగా దిల్లీలోని తెలుగువారు మంగళవారం వెంకయ్యనాయుడిని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజకీయ పార్టీలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు చూడకుండా వాగ్దానాలు చేసి అధికారంలోకి రావాలని ప్రయత్నించడం మంచిదికాదన్నారు. రాజకీయాల్లో ఫిరాయింపులు పెరిగిపోవడంపట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కఠినతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శల కోసం బూతులు మాట్లాడటాన్ని సమాజం అంగీకరించకూడదని.. అలాంటి వారిని ప్రజలు తిరస్కరించాలన్నారు. "చట్టసభల్లో చర్చించి.. విషయాన్ని తేల్చాలి తప్పితే సభను అడ్డుకొని కాదు. నేను రాజ్యసభ ఛైర్మన్‌గా



ఉన్నప్పుడు ఆర్టికల్ 370 రద్దు బిల్లు ప్రవేశపెట్టారు. ఆ తర్వాత ఫలితాన్ని అందరూ చూశారు. ఈ రోజు కశ్మీర్ శాంతియుతంగా మారి పర్యాటకులు, పెట్టుబడులను ఆకర్షిస్తోంది" అని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

**ఆడ్వాణీ ఆశీస్సులు అందుకున్న వెంకయ్యనాయుడు**

వెంకయ్యనాయుడు మంగళవారం భాజపా అగ్రనేత ఆడ్వాణీని ఆయన నివాసానికి వెళ్లి కలిశారు. తాను అందుకున్న పద్మవిభూషణ్ పురస్కారాన్ని చూపి ఆశీస్సులు అందుకున్నట్లు ఎక్స్‌లో తెలిపారు.

# ఈ పంటకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు.. సాగు చేసే విధానం ఏంటి?



అమరావతి : భారతదేశాన్ని వ్యవసాయ దేశం అంటారు. కానీ ఇక్కడి రైతులు సాధారణంగా ఏడాదికి రెండుసార్లు మాత్రమే పంటలు పండిస్తారు. ఇందులో ఖరీఫ్, రబీ సీజన్ పంటలు ప్రముఖమైనవి. చాలా మంది రైతులు రబీ సీజన్‌లో పంటలు పండించి 3 నుంచి 4 నెలల పాటు పొలాలను ఖాళీగా ఉంచుతారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు కోరుకుంటే వేసవిలో తక్కువ ఖర్చుతో పంటను సాగు చేయడం ద్వారా మంచి లాభాలు పొందవచ్చు. దీంతో రైతుల ఆదాయాన్ని పెంచవచ్చు. దీంతో పాటు ఇతర పంటలకు కూడా పొలాన్ని సారవంతంగా మార్చుకోవచ్చు. పెసర్లు ఆరోగ్యానికి ఉపయోగకరంగా ఉంటాయి. ఇందులో పెద్ద మొత్తంలో పోషకాలు ఉంటాయి. ఫ్లేవనాయిడ్లు, ఫినాలిక్ ఆమ్లాలు, ఆర్గానిక్ ఆమ్లాలు, అమైనో ఆమ్లాలు, కార్బోహైడ్రేట్లు, లిపిడ్లు వంటి పోషకాలను కలిగి ఉంటుంది. ఇది కాకుండా, యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ డయాబెటిక్, యాంటీహైపెర్టెన్సివ్, యాంటిట్యూమర్ లక్షణాలు మూంగ్‌లో కనిపిస్తాయి. ఇది చాలా వ్యాధులను దూరం చేస్తుంది.

**మంచి నాణ్యమైన మూంగ్‌దాల్‌ని ఎంచుకోండి**

సీతామర్హి వ్యవసాయ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రామ్ ఈశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ మూన్‌లో ఎన్నో మెరుగైన రకాలు ఉన్నాయని తెలిపారు. ఇందులో విరాట్, IPM 0203, సామ్రాట్, %హామీ% 668 ఉన్నాయి. దీంతో రైతులకు మెరుగైన ఉత్పత్తి లభిస్తుంది. ప్రస్తుతం భారతదేశం పప్పుధాన్యాల రంగంలో ఇంకా స్వావలంబన సాధించలేదు. అందువల్ల పప్పుధాన్యాల విస్తీర్ణాన్ని పెంచాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. వెన్నెముక సాగు చేయడం వల్ల భూమి సారవంతం పెరుగుతుంది. మూంగ్ వంటి పప్పుధాన్యాల పంటల మూల గ్రంథుల్లో రియోబియం బ్యాక్టీరియా ఉండడమే ఇందుకు కారణం. ఇది పొలంలో ఎరువుల సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడుతుంది.

**పెసరను ఎప్పుడు విత్తాలి**

శాస్త్రవేత్త రామ్ ఈశ్వర్ ప్రసాద్ ప్రకారం, పెరస విత్తనాలను విత్తేటప్పుడు పొలంలో ఎటువంటి కలుపు మొక్కలు ఉండకూడదు. ఇది పెసర పంట ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది. వేసవి ప్రారంభం కాగానే సాగు ప్రారంభించాలి. ఏప్రిల్ 15 నుంచి జూన్ 15 వరకు విత్తుకోవచ్చు. ఖర్చు చాలా తక్కువ, రైతులు భారీ లాభాలు పొందగలరు.

# ఏపీ ఎలక్షన్ హిస్టరీలో ఓ రికార్డు.. మనీ, బంగారం, డ్రగ్స్ అన్నీ కలిసి..

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలంటే చాలు.. ధన ప్రవాహం ముందుగా గుర్తుకు వస్తుంది. ఎన్నికల్లో గెలవాలంటే భారీ ఎత్తున ఖర్చు చేయాల్సిందేనని నేతలు ఒక్కోసారి నిజాలు ఓపెన్‌గా చెబుతుంటారు. తాజాగా ఏపీ ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా కీలక విషయాలను వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 141 కోట్ల రూపాయాలు సీజ్ చేసినట్టు ప్రకటించారు. ఇందులో మనీ, బంగారం, డ్రగ్స్, చీరలు, గడియాలు, క్రికెట్ కిట్లు ఇతర వస్తువులున్నట్లు వెల్లడించారు. 2019 ఎన్నికల్లో పట్టుబడిన దానికంటే ఇది రెండు రెట్లు అధికమని చెప్పుకొచ్చారు ఏపీ ఎన్నికల అధికారి. అంతేకాదు ఎన్నికలకు ముందు ఈ స్థాయిలో స్వాధీనం చేసుకోవడం ఓ రికార్డుగా చెప్పుకొచ్చారు. రాష్ట్రంపై ఎన్నికల సంఘం ఓ కన్నేసిందన్నారు. ఈసీ చెబుతున్న ప్రకారం పరిశీలిస్తే.. ఎన్నికల పోలింగ్ నాటికి మరింత నగదు, నగలు పట్టుబడడం ఖాయమన్నమాట. ముఖ్యంగా ఓటర్లను ప్రభావితం చేసే ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావు లేదని కుండబద్దలు కొట్టేశారు ఎన్నికల అధికారి మీనా. ముఖ్యంగా ఎన్నికలను స్వేచ్ఛగా నిర్వహించడమే తమ ధ్యేమన్నారు. ఎన్నికల ఆఫీసులో ఏర్పాటు చేసిన న్యూ టెక్నాలజీ సాయంతోనే ఇదంతా సాధ్యమైనట్లు చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియామావళి, ఉల్లంఘనలు, మద్యం, డబ్బు,




బంగారం అక్రమ రవాణాపై పర్యవేక్షణ జరుగుతుందన్నారు. అలాగే 424 అంతర్ రాష్ట్ర సరిహద్దులు, 358 చెక్ పోస్టులలో అటు ఇటూ వచ్చే వాహనాల కదలికలపై వెబ్ క్యాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఎన్నికల వేళ ఓటర్లపై మద్యం ప్రభావం ఉండకూడదనేది ముఖ్య ఉద్దేశమన్నారు. మద్యం సరఫరా చేసే వాహనాలకు శాటిలైట్ ట్రాకింగ్ అమర్చినట్టు తెలిపారు. అక్రమ రవాణా నియంత్రణకు గట్టి చర్యలు చేపట్టినట్టు చెప్పుకొచ్చారు. జరగనుంది.

# రాములమ్మ అసంతృప్తి?



సిద్ధిపేట: మెదక్ మాజీ ఎంపి, ప్రముఖ సినీ నటి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఎం.విజయశాంతి అలియాస్ రాము లమ్మ అసంతృప్తితో ఉన్నారా?రాష్ట్ర కాంగ్రెస్ నాయ కత్వం తీరుపై గుర్రుగా ఉందా? అంటే, ఆమె తాజాగా సోషల్ మీడియా వేదికగా చేసిన ఓ ట్వీట్ ఔననే చెబుతోంది. సోషల్ మీడియాలో ఆమె చేసిన పోస్టు ఇలా సాగింది కొంతమంది విమర్శించినా.. ఎందుకో అదే విధానం నన్ను అట్లము ందుకు నడిపిస్తూనే వొస్తుందన్నారు. ప్రతి పక్షంలో ఉన్నంత పోరాట స్ఫూర్తి, స్వేచ్ఛ అధికారపక్షంలో సాధ్యపడకపోవడం కూడా ఒక వాస్తవమేమో తెలియదు నాకు, ఈ 26ఏళ్ల రాజకీయ గమనంలో అని పేర్కొన్నారు. అయితే,నేను గెలిపించడానికి పనిచేసిన నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలను నెరవేర్చే సాఫల్యత తెలంగాణల సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రివర్గం ప్రజలకై ఆ దిశగా ఇప్పటికీ పనిచేస్తున్నరు కాబట్టి అమలు ప్రారంభమైన హామీలు దశలవారీగా పూర్తిస్థాయికి చేర్చబడి, ప్రభుత్వ కార్యాచరణ విజయం దిశగా సాగాలని నా అభిప్రాయం తెలియజేస్తూ లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించగలదని విశ్వసిస్తున్నట్లు ఆ పోస్టులో విజయశాంతి పేర్కొన్నారు. అయితే, ఆమె అసంతృప్తితో ఉందని చెప్పడానికి ఈ పోస్టే చక్కటి ఉదాహరణ. ఈ పోస్టు ఇప్పుడు రాజకీయాలలో హాట్ టాపిక్‌గా మారింది.

**రాములమ్మ అసంతృప్తి?**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. కాంగ్రెస్ క్యాంపెయినర్ విజయశాంతి అలియాస్ రాములమ్మ తాజాగా.. సోషల్ మీడియాలో చేసిన పోస్టు ఆసక్తి కరంగా మారింది. కాంగ్రెస్ పార్టీలో చర్చనీ యాం శమైంది. తనపట్ల రాష్ట్ర పార్టీ నాయకత్వం వ్యవహ రిస్తున్న తీరు నచ్చకపోవ డంతోనే విజయశాంతి ఈ తరహా ట్వీట్‌ను చేసినట్లు అత్యంతమైన విశ్వసనీ యవర్గాలు మంగళవా రమిక్కడ 'ప్రజాతంత్ర'కు తెలిపాయి. కాంగ్రెస్ పార్టీలోచాలా సీనియర్ నాయకు రాలైన విజయశాంతి కాంగ్రెస్ ప్రచార కమిటీలోనూ కీలక పోస్టులో ఉన్నారు. గత ఏడాది నవంబర్‌లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో స్టార్ క్యాంపె యినర్‌గా రాష్ట్రంలోని పలు నియోజకవర్గాలలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల తరపున విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఆమె ప్రచారం నిర్వహించిన అనేక అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. మెదక్‌లోనూ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు తరపున ప్రచారం చేశారు. రోహిత్‌రావు ఎమ్మెల్యేగా గెలిచిన విషయం విధితమే. కానీ, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఆమె సేవలను పార్టీ నాయకత్వం ఎందుకో ఏమో కానీ ఉ పయోగించుకోవడం లేదని తెలుస్తుంది. దీంతో ఆమె కూడా కొంత సైలెంట్‌గా ఉండటమే కాకుండా, తుక్కుగూడలో నిర్వహించిన రాహుల్ సభకు దూరంగా ఉండి పార్టీ కార్యక్రమాలకు అంటీముట్టనట్లుగా ఉ ంటున్నట్లువిశ్వసనీయ సమా చారం. పార్లమెంటు ఎన్నికల ప్రచారానికి కేవలం మరికొన్ని రోజుల గడువు మాత్రమే ఉంది. అయితే, కాంగ్రెస్ ప్రచార కమిటీలో కీలక పోస్టులో ఉన్న ఆమె గత కొన్ని రోజులుగా ఎక్కడ కూడా కనిపంచడం లేదు. అంతెందుకు,ఆమె ఎంపిగా ప్రాతినిధ్యం వహించిన మెదక్‌లో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్ నామినేషన్ కార్యక్రమానికి, సిఎం రేవంత్‌రెడ్డి కార్నర్ మీటింగ్‌లోనూ ఆమె పాల్గొన లేదు. మధు నామినేషన్ కార్యక్రమంలో కనిపించక పోవ డంతో ఆమె అభిమానులు ఒకింత అసంతృప్తికి గురౌతున్నట్లు తెలుస్తుంది. నామినేషన్ కార్యక్రమనికి ఆమెకు ఆహ్వానం లేకపోవడంతోనే దూరంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. మెదక్ పార్లమెంటుతో విజయ శాంతికి విడదీయరాని బంధం ఉంది. ఎంపిగానే కాకుండా, పార్టీ నాయకురాలిగా, ఉద్యమకారిణిగా ఈ ప్రాంత ప్రజలతో ఆమెకు దశబ్దాలుగా సత్సంబంధాలు ఉ న్నాయి. పార్టీలకతీతంగా ఆమెకు అనేక మందితో పరిచయాలు ఉన్నాయి. మెదక్ పార్లమెంటులోని ఆయా అసెంబ్లీ నియోజక వర్గాలలో విజయశాంతికి పర్సనల్‌గా వేలాది మంది అభిమానులు ఉన్నారు. ఆమెకు పర్సనల్ వోటు బ్యాంకు కూడా ఉంది. మెదక్ పార్లమెంటు పరిధిలో విజయశాంతితో ప్రచారాన్ని చేయించడం వల్ల కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి మధు గెలుపునకు ఉపయోగపడే అవకాశం ఉన్నప్పటికీ..ఆ దిశగా రాష్ట్ర, జిల్లా నాయకత్వం చొరవ చూపకపోవడానికి కారణం రాష్ట్ర కాంగ్రెస్‌లోని ఒకరిద్దరు నేతల 'ఈగో' అని తెలుస్తుంది. సినీ నటిగా, ఉద్యమనాయకురాలిగా కమిట్‌మెంట్ ఉన్న లీడర్‌గా, ఛరీష్మా ఉన్న విజయశాంతితో ప్రచారం చేయిచండం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా పార్టీకి లాభం ఉంటుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అసెంబ్లీ ఎన్నికలకు ముందుగా బిజెపిని వీడి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా విజయశాంతికి ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటికీ కూడా ఇప్పటి వరకు రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం నెరవేర్చకపోవడం గాంధీభవన్‌లో జరిగిన పార్టీ స్టార్ క్యాంపెయినర్స్ మీటింగ్‌కు సమాచారం ఇవ్వకపోవడం, పార్టీలో తనకు దక్కాల్సిన ప్రాధాన్యత, గౌరవం దక్కకపోవడం పట్ల విజయశాంతి ఒకింత అసంతృప్తి, ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. దీంతోనే ఆమె తాజాగా. 'ప్రభుత్వం వైపు కన్నా.. ప్రజల వైపు ఉండటం ఎందుకో నాకు ఒక ధోరణి, ఎప్పుడూ నా తిరుగుబాటు స్వభావపు సినిమా పాత్రల ప్రేరణ కావచ్చు' అంటూ ప్రభుత్వాన్ని ఒకింత ఇరకాటంలో పడేసేలా సోషల్ మీడియాలో పోస్టు చేసినట్లు తెలుస్తుంది. ఇప్పుడు రాములమ్మ సోషల్ మీడియాలో చేసిన ట్వీట్ మాత్రం చర్చనీయాంశంగా మారింది.

# ఎన్నికల పరిశీలకులకు నివేదికలు అందజేత



రాయల్ జర్నలిజం( బాపట్ల ) ఏప్రిల్ 24 : ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన పరిమళ సింగ్, కాజన్ సింగ్ లు బుధవారం బాపట్ల జిల్లాకు విచ్చేశారు. బాపట్లకు చేరుకున్న ఎన్నికల పరిశీలకులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ భాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ లు చీరాలలోని ఐటిసి గెస్ట్ హౌస్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణ, ముందస్తు సిద్ధపాటు, ప్రణాళికలపై ఎన్నికల పరిశీలకులతో జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పీలు చర్చించారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా జిల్లాలో తీసుకుంటున్న చర్యలపై పరిశీలకులకు నివేదికలు అందించారు. పోలింగ్ స్టేషన్ ల వద్ద కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, భద్రతాపరమైన ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పీ లతో ఎన్నికల పరిశీలకు మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాపట్ల జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తీరుపై చర్చించారు.

# దద్దాల నామినేషన్ కార్యక్రమాన్నిజయప్రదం చేయండి

## జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి



రాయల్ జర్నలిజం,కనిగిరి,ఏప్రిల్ 24: కనిగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా దద్దాల నారాయణ యాదవ్ గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారని, ఈకార్యక్రమం జయప్రదం చేయాలని కనిగిరి జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి కోరారు. నియోజకవర్గం లోని అన్ని మండలాల నుంచి భారీగా వైసీపీ శ్రేణులు, జగనన్న అభిమానులు తరలిరావాలని అన్నారు. ఉదయం 9 గంటలకు దద్దాల నారాయణ యాదవ్ ఇంటి వద్ద నుంచి భారీ ర్యాలీ గా బయలుదేరి ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని నామినేషన్ వేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి నాయకులకు , కార్యకర్తలకు అభిమానులకు ఆయన పిలుపునిచ్చారు.

# అట్టహాసంగా నామినేషన్ వేసిన ఉగ్రనరసింహారెడ్డి



రాయల్ జర్నలిజం,కనిగిరి,ఏప్రిల్ 24:కనిగిరి నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం 11 గంటలకు భారీ ర్యాలీతో అట్టహాసంగా బయలుదేరి నామినేషన్ ధాఖలు చేశారు. ఉదయం 7 గంటల నుంచి పట్టణంలోని పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వెలిసియున్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పామూరు బస్టాండ్ లోని పెద్ద చర్చి, మసీదులలో ప్రార్థనలు జరిపారు. శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా కనిగిరిలోని అమరావతి గ్రౌండ్ నుండి ర్యాలీగా బయలుదేరి చెప్పులబజారు, వైఎస్ ఆర్ రోడ్డుమీదుగా ఆర్డీఓ కార్యాలయం



చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలనుండి సుమారు 10వేల మంది పైగా టిడిపి కార్యకర్తలు, బిజెపి మరియు జనసేన నాయకులు అభిమానులు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కనక తప్పెట్ల తో, డిజె సౌండ్ సిస్టంతో తెలుగు తమ్ముళ్లు హంగామా చేశారు. తెలుగు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. కనిగిరి నియోజకవర్గం లో కూటమి అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో విజయకేతనాన్ని ఎగురవేనున్నట్లు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు.

# ఆడబిడ్డలకు సమాన హక్కు టిడిపి సిద్ధాంతం : గొట్టిపాటి ఝాన్సీ



రాయల్ జర్నలిజం( జే పంగులూరు ) ఏప్రిల్ 24 : మండలంలోని నార్న వారి పాలెం లో టిడిపి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా ఆయన సతీమణి గొట్టిపాటి ఝాన్సీ మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచార నిర్వహించారు టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు టిడిపి అధికారంలోకి రాగానే ప్రజలకు మహిళలకు జరిగే మేలు వివరించారు మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే. ఎంపీ. అభ్యర్థులను గెలిపించాలని కోరారు టిడిపి మేనిఫెస్టో లో మహిళలకు అగ్రస్థానం కల్పించినట్టు తెలిపారు కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంత మందికి తల్లికి వందనం ద్వారా ఏడాదికి 15000 ఇవ్వనున్నట్టు తెలిపారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 18 ఏళ్ల నిండిన మహిళలకు నెలకు 1500 వారి ఖాతాలో జమ చేస్తారన్నారు మహిళలపై జరిగే దాడులకు కఠిన శిక్షలు అమలు చేస్తామని అన్నారు ఆడపిల్లలు చదువుకోవాలని అనే కళాశాలలో 33% రిజర్వేషన్ ఇస్తామని అన్నారు డ్వాక్రా మహిళలకు డ్వాక్రా మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం అందించి వడ్డీ లేని రుణాలు ఇచ్చి న ఘనత చంద్రబాబు నాయుడు దే అని తెలుసా. తెలుగుదేశం అధికారంలోకి వస్తే పది లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు అని ఆమె చెప్పారు ఐదేళ్లలో మహిళలపై దాడులు విపరీతంగా పెరిగాయి అన్నారు మహిళలు అదృశ్యమైన కేసులు పెరిగాయి అన్నారు. మహిళలపై లైంగిక వేధింపులు దాడులు పెరిగాయి అన్నారు మహిళలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు మీరంతా కలిసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం. బిజెపి .టిడిపి .మహిళలు. నాయకులు. అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అశేష జనవాహిని మధ్య కరణం వెంకటేష్ నామినేషన్



రాయల్ జర్నలిజం,చీరాల,ఏప్రియల్ 24 :చీరాల నియోజక వర్గంలోని గ్రామాలు, పట్టణంలో ఉన్న జనం ప్రభంజనమై వైకాపా అభ్యర్థి కరణం వెంకటేష్ నామినేషన్ కార్యక్రమంలో అశేష జనవాహిని పాల్గొన్నారు. అందరి నోటా ఒకటే మాట కరణం వెంకటేష్ గెలుపుకు మేమంతా సిద్ధం అని. చీరాల రామకృష్ణాపురం క్యాంపు కార్యాలయం నుండి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ భారీ ర్యాలీ మధ్య బయలు దేరారు. భారీ ఎత్తున వైఎస్ఆర్సీపీ అభిమానులు, కరణం అభిమానులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు, జన జాతరలా జరిగిన ఈ ర్యాలీలో పర్చూరు వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీ మాట్లాడుతూచీరాలలో కరణం వెంకటేష్ కి నియోజక వర్గ ప్రజలు మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. చీరాల పట్టణం జనసముద్రాన్ని తలపించిం దన్నారు. కరణం వెంకటేష్ మాట్లాడుతూ ఇది చీరాల ప్రజల నామినేషన్ అని ఎన్నికల తర్వాత చీరాల ప్రజలు గెలుస్తారని అన్నారు. తనను ఆశీర్వదించడానికి ఎండను సైతం లెక్క



చేయకుండా వచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. 2019లో తన తండ్రి కరణం బలరామ కృష్ణమూర్తికి అండగా నిలిచారని ఇప్పుడు పార్టీ మారింది కానీ ప్రజలు మారలేదని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ప్రజలందరూ ఆశీర్వదించాలని, చీరాలలో వైఎస్ఆర్సీపీ జెండా ఎగరేద్దామన్నారు. జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేసేందుకు నేను సిద్ధం ఫ్యాన్ గుర్తుకు ఓటేసేందుకు మీరు సిద్ధమా అని అభిమానులను అడుగగా మేమంతా సిద్ధం అంటూ వారు హర్షం వ్యక్తం చేశారు. ఆనందోత్సాహాలతో వేలాదిగా తరలి వచ్చి ఊరేగింపులో పాల్గొన్న అభిమానుల సమక్షంలో తన నామినేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చిమటా సాంబు, చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, బీరక సురేంద్ర, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల అసెంబ్లీ పరిధిలో 100%శాతం ఉద్యోగాలు & 100శాతం అక్షరాస్యత సాధనే లక్ష్యం

## మేధ శ్రీనివాసరావు ధ్యేయం





రాయల్ జర్నలిజం,బాపట్ల ,ఏప్రియల్ 24 : మేధ శ్రీనివాసరావు బుధవారం నాడు బాపట్ల అసెంబ్లీ సమాజవాది పార్టీ అభ్యర్థిగాసమాజవాది పార్టీ బాపట్ల జిల్లా కార్యాలయము (మేధ కాలేజీ ప్రాంగణం ) నుండి భారీ ర్యాలీతో మేళ తాళాలతో ఊరేగింపుగా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో. నామినేషన్ సమర్పించి తదుపరి మీడియా పాయింట్ లో విలేకరులతో మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న అసెంబ్లీ మరియు లోక్ సభ ఎన్నికలలో అఖిలేష్ యాదవ్ సారధ్యంలోని సమాజవాది పార్టీ స్థానిక నాయకత్వం పర్యవేక్షణలో అన్ని స్థానాలలో పోటీ చేస్తున్నట్లు తెలియజేశారు. సమాజ వాది పార్టీ బాపట్ల అసెంబ్లీ బరిలో వినూత్న ప్రణాళికతో పోటీకి సమాయత్తం అవుతున్నట్లు వెల్లడించారు. బాపట్ల అసెంబ్లీ పరిధిలో గల అన్ని వర్గాల ఉద్యోగార్థులకు అన్ని రకాల ఉద్యోగ పోటీ పరీక్షలకు నాణ్యమైన శిక్షణ ఉచితంగా, వారు ఉద్యోగం పొందే అంతవరకు ఇవ్వటం అనే ప్రధాన ధ్యేయంగా సమాజవాది పార్టీ ప్రణాళిక రచిస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా బాపట్ల అసెంబ్లీ 100% అక్షరాస్యత సాధించే విధంగా విధివిధానాలు రూపొందించి సత్వర ఫలితాలు వచ్చే విధంగా కృషి చేస్తామని అభిప్రాయపడ్డారు . బాపట్ల వాసులకు ప్రధాన లోపమైన మెరుగైన అత్యవసర వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా వ్యవస్థ రూపొందిస్తామని, త్రాగునీరు ,సాగునీరు అవసరాల మేరకు అందుబాటులో ఉండే విధంగా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ మహాశయులను తనకు ఓటు వేసి ఆశీర్వదించి, బాపట్ల పట్టణం ఏ విధముగా చదువుకు ప్రాచుర్యం పొందిందో అదే విధంగా ఉపాధి అవకాశాలు విరివిగా లభించే విధంగా బాపట్ల ను తీర్చిదిద్దే అవకాశం కల్పించవలసిందిగా అభ్యర్థించారు. బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో నిష్ణాతులైన ఆయా రంగాలకు మరియు వివిధ వర్గాలకు చెందిన వారిని 25 మంది నిపుణులను బాపట్ల అభివృద్ధి మండలిగా ఏర్పాటు చేసి వారి సలహా సంప్రదింపుల మేరకు బాపట్ల ను అభివృద్ధి నమూనాకు మారుపేరుగా గుర్తింపు పొందే విధంగా కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక విలియం బూత్ కళాశాల ప్రిన్సిపల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్, ప్రముఖ అడ్వకేట్ లంబు సాంబయ్య ,రిటైర్డ్ హెడ్మాస్టర్ గొర్ల ఏడుకొండలు , %ఎజీడీ% డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ షేక్ ఇలియాజ్ మరియు సమాజవాది పార్టీ నాయకులు కాంద్రు శరత్ కుమార్, మోర్ల చిన వెంకటేశ్వరరావు, గుడిపూడి జయరావు ,భోయిన సూరిబాబు, ధూళిపూడి బసవయ్య, రామలింగేశ్వరరావు, జిల్లపోగు నాగరాజు, డాక్టర్ మేకల రాజు, అంజు మాన్ కమిటీ సెక్రటరీ షేక్ కరీమ్ ,తదితరులు పాల్గొన్నారు. నామినేషన్ కార్యక్రమము జయప్రదం అవ్వటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి మేధా శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలియజేశారు.

# వైసిపి అభ్యర్థి బలసాని నామినేషన్‌కు అనూహ్య స్పందన

## అధిక సంఖ్యలో హాజరైన అభిమానులు

## సీఎం మీటింగ్ తో పోటీపడ్డ జగనన్న సైనికులు



రాయల్ జర్నలిజం(కాకుమాను) ఏప్రిల్ 24 : ప్రత్తిపాడు వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బలసాని కిరణ్ కుమార్ నామినేషన్ మహోత్సవ ఘట్టం బుధవారం నవ శకానికి నాంది పలికింది. ఎన్నికల నామినేషన్ చరితలో మరుపురాని పేజీ సువర్ణాక్షరాలతో లిఖితమైంది.. ఇది అనన్య అసామాన్యం.. సామాన్యుడి వెంట కదిలిన జన ప్రభంజనం లా మారింది. ఓవైపు ఏటుకూరి రోడ్డు బైపాస్ వైపు, మరోవైపు పెదనందిపాడు వైపు నుండి కార్యకర్తలు, అభిమానులు ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లతో జెండాలను ఆవిష్కరించుకొని ప్రధాన రోడ్డు వెంబడి ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని వైయస్ఆర్సీపీ అభ్యర్థి బలసాని కిరణ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. తీవ్ర ఎండలను సైతం లెక్కచేయకుండా అభిమానులు అభ్యర్థి నామినేషన్ పర్వములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిపాడులో వైఎస్ఆర్సిపి అభ్యర్థి తలసాని కిరణ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తమ గెలుపు ఈ నామినేషన్ తోనే తమ అభిమానులు గెలుపు దిశకు అంచున వేసినట్లు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి కార్యకర్తకు, జగనన్న అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కారం తెలియజేయునట్లు మీడియా మిత్రులకు తెలియజేశారు.

# వైసిపి నాయకులను పరామర్శించిన కోనా వెంకట్



రాయల్ జర్నలిజం(బాపట్ల ) ఏప్రిల్ 24 : కర్లపాలెం మండలం పెద్ద గొల్లపాలెం సర్పంచ్ నాని కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలిసి వెంటనే ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ గుంటూరులోని ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బుధవారం మధ్యాహ్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యల్లావుల దీక్షిత్ ను ఆయన పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు ఆయనకు తెలిపారు ఏది జరిగిన దాన్ని ఎదుర్కోవటానికి ధైర్యంగా ఉండాలని నానికి కోన వెంకట్ గారు తెలిపారు. మృతి చెందిన దీక్షిత్ విషయం తెలిసిన వెంటనే కోన వెంకట్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. నాని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ధైర్యంగా ఉండమని ఓదార్చారు.

# ఎలక్షన్ జరగటానికి మండల ప్రజలు అందరూ పోలీస్ వారికి సహకరించాలి



రాయల్ జర్నలిజం(జే పంగులూరు) ఏప్రిల్ 24 : పంగులూరు మండలంలో శాంతియుతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో శాంతిభద్రతలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎలక్షన్స్ జరగడనికి మండల ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలి , అదేవిధంగా ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా వెళ్లి తమను అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలి అనే నినాదాన్ని ప్రజలకి అందరికీ తెలియజేయు నిమిత్తం బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు రానున్న ఎలక్షన్ దృష్ట్యా జే. పంగులూరు ఎస్సై కేకే తిరుపతిరావు మరియు వారి సిబ్బంది 30 మంది సెంట్రల్ బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ చేత బుదవాడ, కల్లంవారి పాలెం, చిన్నమల్లవరం , పంగులూరు గ్రామాల్లో కవాతు, గతంలో నేర ప్రవర్తి కలిగిన రౌడీ షీటర్స్ మరియు సస్పెక్ట్ లకు కౌన్సిలింగ్ నిర్వహించడం, వాహనాల తనిఖీ, మరియు పెట్రోలింగ్ నిర్వహించడం అయినది.

# ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించడం జరిగింది

రాయల్ జర్నలిజం( బాపట్ల ) ఏప్రిల్ 24 : ఎన్నికల విధులకు నియమించబడ్డ ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించడం జరిగిందని జిల్లా సంయుక్త కలెక్టర్, బాపట్ల అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చామకూరి శ్రీధర్ అన్నారు. ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం బ్యాలెట్ సదుపాయం కల్పించడం జరుగుతుందని ఎన్నికల విధులలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి ఇది వర్తింపు జరుగుతుందన్నారు.బాపట్ల నియోజకవర్గం ఎన్నికల విధులకై నియమించబడ్డ ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల సంఘం నోటిఫై చేసిన రైల్వే, బిఎస్ఎన్ఎల్, విద్యుత్, పోస్టల్, అగ్నిమాపక, విపత్తుల నిర్వహణ,ఆరోగ్య శాఖ,ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్, విమానశాఖ, వంటి అత్యవసర సర్వీసులు కింద పనిచేస్తున్నటువంటి ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కొరకు ఫారం-12, ఫారం-12డి లను ఏప్రిల్ 26 లోగా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేయాలని వివరించారు. పై తెలిపిన ఉద్యోగులకు బాపట్ల నియోజకవర్గంలో కాక రాష్ట్రంలో ఎక్కడైనా ఓటరుగా నమోదు కాబడిన వారు బాపట్ల నియోజకవర్గ పరిధిలో పనిచేస్తూ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు కూడా బాపట్ల అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సదరు ఫారాలను వారికి సంబంధించిన ఉద్యోగుల వివరాలతో ఏప్రిల్ 26 లోగా అందజేయాలని కోరారు.

# ఆశీర్వదించండి .. గెలిపించండి

భీమవరం,: మీరే సైన్యం .. మీరే నా ధైర్యమని, మీ ఆశీర్వచనలే మన గెలుపుకు అడుగులని మాజీ ఎమ్మెల్యే, భీమవరం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. బుధవారం ఉండి రోడ్డులోని కోస్టల్ సిటి సెంటర్ ( మల్టీప్లెక్స్) నుంచి ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అంజిబాబు నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం నియోజవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని, పదేళ్ల పాలనలో ఎమ్మెల్యేగా భీమవరాన్ని ఎంతో చేశానని, మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. రాక్షస అరాచక పాలనలో ఉన్న భీమవరాన్ని ప్రశాంత వాతావరణంలో ఉన్న భీమవరంగా మార్చుకుందామని అన్నారు. కూటమి విజయం తథ్యమని, రానున్న రోజులన్నీ మంచి రోజులేనని, రాక్షస పాలనకు చరమగీతం తప్పదని అన్నారు. గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందాలంటే కూటమి విజయంతోనే సాధ్యామవుతాయని అన్నారు. మీ ఆశీర్వాదాంతో గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే అంజిబాబు కోరారు. టిడిపి రాష్ట్ర పొలిటికల్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామ లక్ష్మి, బిజెపి ఎంపి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, టీడీపి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంతెన రామరాజు మాట్లాడుతూ గ్లాస్, కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, పట్టణ అధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, బండి రమేష్ కుమార్, కత్తుల నిలేంద్ర, మల్లినిడి తిరుమల రావు, కోళ్ల నాగేశ్వరరావు, మామిడిశెట్టి ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే కుమారుడు పులపర్తి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పైసా ఖర్చు లేకుండా ప్రపంచ స్థాయి నైపుణ్యాలు

అమరావతి: ప్రపంచంలోనే అత్యుత్తమ, నాణ్యమైన విద్యను అందించడం.. విద్యార్థులు ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇందులో భాగంగా ఆన్‌లైన్ కోర్సులు అందించడంలో ప్రపంచంలోనే దిగ్గజ ఎడ్యుటెక్ సంస్థ.. ఎడెక్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. ఎడెక్స్ ద్వారా 260కిపైగా వరల్డ్ క్లాస్ వర్సిటీలు, కంటెంట్ పార్టనర్స్‌తో కలిసి 2వేలకు పైగా కోర్సులను ఉచితంగా అందుబాటులోకి తెచ్చింది. దీంతో పైసా ఖర్చు లేకుండా వీటిని అభ్యసిస్తున్న విద్యార్థులు సర్టిఫికేషన్ల సాధనలో రికార్డులు సృష్టిస్తున్నారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి 'ఎడెక్స్' కోర్సులు ప్రారంభించిన నెల రోజుల్లోనే ఏకంగా 1,03,956 సర్టిఫికేషన్లు సాధించి సత్తా చాటారు. దీంతో ఎడెక్స్ చరిత్రలోనే ఏపీ అతిపెద్ద సర్టిఫికేషన్ హబ్‌గా ఆవిర్భవించింది. ఏటా ప్రపంచవ్యాప్తంగా ఎడెక్స్ కేవలం 5 లక్షల సర్టిఫికేషన్లు మాత్రమే అందిస్తోంది. కానీ, రాష్ట్ర విద్యార్థులకు ఏడాదికి 12లక్షల సర్టిఫికేషన్లు ఇచ్చేలా ప్రభుత్వం ఎడెక్స్‌తో ఒప్పందం చేసుకోవడం విశేషం.

1,469 కోర్సుల్లో సర్టిఫికేషన్లు..

ఎడెక్స్ ద్వారా కోర్సులు అందిస్తున్నవాటిలో హార్వర్డ్, ఎంఐటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, కొలంబియా, న్యూయార్క్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్స్, ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ లండన్ వంటి ఎన్నో ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు ఉన్నాయి. రాష్ట్ర విద్యార్థులు 100 ప్రపంచ స్థాయి వర్సిటీల నుంచి 1,469 రకాల కోర్సుల్లో లక్షకుపైగా సర్టిఫికేషన్లు సాధించారు. ఎంఐటీ 320, హార్వర్డ్ 1,560, గూగుల్ 410, ఐబీఎం 33,700, ఏడబ్ల్యూఎస్ 770, ఏఆర్‌ఎం 6,400, కొలంబియా వర్సిటీ 100, ఐఐఎం బెంగళూరు 1,957, నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ 170, ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ లండన్ 700, స్టాన్‌ఫర్డ్ 2,200, ఫుల్ బ్రిడ్జి (హార్వర్డ్, ఎంఐటీ సంయుక్తంగా అందిస్తున్న కోర్సులు)ద్వారా 13,500 సర్టిఫికేషన్లు పొందారు. ఉన్నత విద్యా మండలి ఒక ఎడెక్స్ కోర్సును తప్పనిసరి సబ్జెక్టుగా చదివేలా కరిక్యులంలో చేర్చింది. వీటికితోడు విద్యార్థికి నచ్చినన్ని ఎడెక్స్ కోర్సులను వ్యాల్యూ యాడెడ్‌గా చదువుకోవడానికి వీలు కల్పిస్తోంది.

సులభంగా ప్రవేశాలు..

ఎడెక్స్ ద్వారా మైక్రో మాస్టర్స్ కోర్సులో 7 వేల మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. దీన్ని పూర్తి చేస్తే విదేశాల్లో ఎంఎస్‌లో చేరడం సులువవుతుంది. పైగా అక్కడికి వెళ్లాక సిలబస్‌లో ప్రస్తుతం ఎడెక్స్‌లో నేర్చుకున్న గ్రూప్ మాడ్యూల్స్‌ను మినహాయిస్తారు. తద్వారా విద్యార్థికి ఎంఎస్‌లో చదవాల్సింది తగ్గడంతో పాటు సంబంధిత కోర్సుకు చెల్లించాల్సిన ఫీజు కూడా ఆదా అవుతుంది.

రూ.382 కోట్లు వ్యయమయ్యే కోర్సులు ఉచితంగా..

ఇప్పటి వరకు 3 లక్షల మంది విద్యార్థులు, బోధన సిబ్బంది ఎడెక్స్ కోర్సులకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరందరూ ఎడెక్స్ అందించే 2 వేల కోర్సుల్లో ఒక్కో కోర్సు చొప్పున బయట చదువుకుంటే మార్కెట్ రేటు ప్రకారం ఏకంగా రూ.382 కోట్లు వ్యయమవుతుంది. ఇప్పటివరకు సుమారు 75వేల మందికిపైగా విద్యార్థులు ఆయా కోర్సులు పూర్తి చేసి 1,03,956 సర్టిఫికేషన్లు పొందారు. ఈ కోర్సుల మార్కెట్ విలువ రూ.115 కోట్ల వరకు ఉంది. ఇంత ఖరీదైన కోర్సులను విద్యార్థులపై నయాపైసా భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరిస్తోంది.

మన వర్సిటీల్లోకి అంతర్జాతీయ స్థాయి విద్య

అంతర్జాతీయ స్థాయి విద్యను మన వర్సిటీల్లోకి తేవాలన్నదే మా లక్ష్యం. అందుకే ఎడెక్స్‌తో ఒప్పందం చేసుకున్నాం. ప్రపంచంలో టాప్ 50లో ఉన్న 37 వర్సిటీలు ఇందులో కోర్సులు ఆఫర్ చేస్తున్నాయి. దేశంలో ఇంత పెద్ద ఎత్తున ఎడెక్స్ ద్వారా అంతర్జాతీయ కోర్సులు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ ఒక్కటే. ప్రపంచంలో అత్యుత్తమ అధ్యాపకులతో మన విద్యార్థులకు బోధన అందిస్తున్నాం. – కె.హేమచంద్రారెడ్డి, చైర్మన్, ఉన్నత విద్యా మండలి

32 కోర్సుల్లో సర్టిఫికేషన్లు..

మాది మదనపల్లె. అమ్మా కూరగాయలు అమ్ముతూ, నాన్న ఆటో నడుపుతూ నన్ను, తమ్ముడిని చదివిస్తున్నారు. జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన సాయంతో ఇంజనీరింగ్ చదువుతున్నా. నేను ఎడెక్స్ ద్వారా ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యా సంస్థలు అందిస్తున్న 32 రకాల కోర్సులు పూర్తి చేశాను. డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్, ఏఐ వంటి కోర్సుల్లో అడ్వాన్స్‌డ్ మెథడ్స్ నేర్చుకున్నాను. హార్వర్డ్, ఐబీఎం, గూగుల్ వంటి సంస్థల నుంచి సర్టిఫికేషన్లు పొందాను. ఈ కోర్సులు బయట చేయాలంటే వేల రూపాయలు పెట్టాలి. ఎడెక్స్ కోర్సులతో నాలాంటి పేద విద్యార్థులకు పెద్ద సంస్థల్లో మంచి ఉద్యోగాలు దక్కుతాయనే నమ్మకం ఉంది. – టి.మోక్షిత్ సాయి, బీటెక్ , శ్రీ వేంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, చిత్తూరు.

# దస్తగిరికి భద్రత పెంపు



అమరావతి : వివేకా హత్య కేసులో అప్రూవర్ దస్తగిరికి భద్రత పెంచారు. పులివెందుల అసెంబ్లీ స్థానానికి రేపు దస్తగిరి నామినేషన్ వేయబోతున్నారు. ముఖ్యమంత్రి జగన్ కూడా పులివెందులలో నేరుగా నామినేషన్ సమర్పించనున్నారు. ఈ తరుణంలో దస్తగిరికి ఇవాళ, రేపు భద్రత పెంచారు. టెన్ ప్లస్ టెన్ భద్రత ఏర్పాటు చేశారు. మొదట ఇవాళ నామినేషన్ వేయాలని దస్తగిరి ముందుగా నిర్ణయించుకున్నారు. టీడీపీ అభ్యర్థి బీటెక్ రవి కూడా ఇవ్వాలే నామినేషన్ వేస్తున్నారు. ఈ సందర్భంగా బీటెక్ రవి నిర్వహించే ర్యాలీలోకి వైసీపీ కార్యకర్తలు ప్రవేశించి... తనపై రాళ్ల దాడి చేయాలని కుట్ర పన్నినట్లు సమాచారం అందిందని దస్తగిరి చెబుతున్నారు. అందుకే తన నామినేషన్ దాఖలు కార్యక్రమాన్ని రేపటికి మార్చుకున్నట్లు తెలిపారు. జగన్ నామినేషన్ వేసినప్పుడే తాను కూడా వేయాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం చేశారు. దేనికి భయపడబోనని దీటుగా ఎదుర్కొంటానని దస్తగిరి తెలిపారు. వివేకా హత్య కేసు వెనుక ఎవరు ఉన్నారో, చంపించింది ఎవరో ప్రజలందరికీ తెలుసని వివేకా కేసు అప్రూవర్ దస్తగిరి అన్నారు. జగన్?, అతని భార్య భారతి హస్తం ఉందనే కేసు విచారణ ముందుకు వెళ్లటం లేదని దస్తగిరి ఆరోపించారు. భారతి సూచన లేనిదే జగన్ ఈ సాహసం చేసే అవకాశం లేదని దస్తగిరి వెల్లడించారు. మాజీ మంత్రి వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి మరిన్ని కీలక విషయాలు బయటపెట్టారు. ఈ హత్యలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, భాస్కరరెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డితోపాటు సీఎం జగన్, ఆయన భార్య భారతి హస్తం ఉందని అందుకే కేసు విచారణ ముందుకు సాగడం లేదని దస్తగిరి ఆరోపించారు. ఈ విషయం వైఎస్సార్ జిల్లా ప్రజలందరికీ తెలుసన్నారు. ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు. వివేకా హత్యకు ముందు నన్ను భాస్కర్‌రెడ్డి ఇంటికి తీసుకెళ్లగా అక్కడ అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి ఉన్నారని దస్తగిరి తెలిపారు. వాళ్లు చెప్పినట్లు చేయాలని కోరడంతో నేను వెనక్కి తగ్గడంతో వెంటనే అవినాష్‌రెడ్డి ఫోన్ ద్వారా జగన్ నాతో మాట్లాడారని అతను పేర్కొన్నారు. 'దస్తగిరీ మావాళ్లు ఏం చెబితే అది చేయ్?, ఏమన్నా ఉంటే నేను చూసుకుంటా' అని జగన్? చెప్పడంతో ధైర్యంగా రంగంలోకి దిగానని దస్తగిరి తెలిపారు. భారతి సూచన లేనిదే జగన్ ఈ సాహసానికి పాల్పడే అవకాశం లేదని దస్తగిరి వెల్లడించారు.

# 'కంది' రైతు పంట పండింది.. రికార్డ్ స్థాయిలో ధర.. క్వింటా ఎంతంటే



అమరావతి : సాధారణంగా రైతులు లాభపడటం చాలా అరుదుగా జరుగుతుంది. ప్రభుత్వాలతో పాటు ప్రకృతి కూడా అన్నదాతను మోసం చేస్తుంది. పంటలు బాగా పండిన ఏడాదేమో మద్దతు ధర లభించదు. ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చిన ఏడాది కరువు, అకాల వర్షాలు రైతన్న కంట్లో కారం కొడతాయి. అ?న్నదాతలు లాభాలు చవి చూసేది ఎప్పుడో ఒక్కసారి మాత్రమే. రెండేళ్ల క్రితం టమాటకు భారీగా ధర పలకడంతో.. చాలా మంది రైతులు లక్షాధికారులు, కోటీశ్వరులు అయ్యారు. ఆ తర్వాత అన్నదాతలకు అంత భారీ ఎత్తున లాభాలు తెచ్చిన పంటలు లేవు. పైగా గతేడాది వర్షాభావం కారణంగా రైతులు చాలా నష్టపోయారు. అయితే అనూహ్యంగా ఈ ఏడాది కంది పంట పండించిన రైతుల పంట పండింది. రికార్డు స్థాయిలో భారీ ధర పలుకుతుంది. ఆ వివరాలు. ఈ ఏడాది కంది పంట పండించిన రైతుల పంట పండింది. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో ఈ ఏడాదిలోనే అత్యధిక ధర పలికింది. కంది పంటకు రాష్ట్రంలోని అన్ని మార్కెట్‌లలోకెల్లా సూర్యాపేటలోనే రికార్డు ధర పలకింది. ఇక్కడ నాణ్యతగల కందులకు కింట్వా రూ.11,246 ధర చెల్లించి మరీ వ్యాపారులు కొనుగోలు ఏశారు. ఈ ఏడాదికి ఇదే అత్యధిక ధర అని చెబుతున్నారు. పది క్వింటాళ్ల కందులు అమ్మితే లక్షాధికారులు అవుతున్నారు. మంగళవారం రైతులు సూర్యాపేట మార్కెట్‌కు 50 క్వింటాళ్ల కందులు తీసుకురాగా.. క్వింటాకు గరిష్ఠ ధర రూ.11,246గా పలకటం విశేషం. కందులకు అత్యధిక ధర పలకటంతో అన్నదాతలు సంతోషం వ్యక్తం చేశారు. రైతులు నాణ్యమైన పంట ఉత్పత్తులు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని జిల్లా మార్కెట్ అధికారులు కోరుతున్నారు. కాగా, తాండూరు కందిపప్పుకు ఈ ఏడాది మార్చిలో మంచి ధర పలికింది. నాణ్యత గల కందులను వ్యాపారులు రూ.11,007 ధర చెల్లించి కొనుగోలు చేశారు. నాసిరకంగా ఉన్న కందులకు రూ.8,811 చొప్పున, నాణ్యతకు కాస్త అటూ ఇటుగా ఉన్న కందులకు రూ.10,125 చొప్పున ధర చెల్లించి అన్నదాతల వద్ద నుంచి వ్యాపారులు కొనుగోలు చేశారు. ఇక కేంద్ర ప్రభుత్వం క్వింటాలు కందులకు రూ.7 వేల మద్దతు ధర ప్రకటించింది. అయితే వ్యాపారులు మాత్రం మద్దతు ధర వద్ద రూ.1,811 నుంచి రూ.4,007 అధికంగా చెల్లించటం విశేషం. అయితే ఆ రికార్డు ధరను తాజాగా సూర్యాపేట మార్కెట్ యార్డులో వ్యాపారులు బద్దలు కొట్టారు.

# ఫిర్యాదు రాగానే లావాదేవీ నిలిపివేయాలి




హైదరాబాద్: సైబర్ నేరాల దర్యాప్తులో దేశానికే మార్గదర్శకంగా ఉన్న తెలంగాణ పోలీసుశాఖ మరో ముందడుగు వేసింది. నేరాలు జరుగుతున్న తీరును అధ్యయనం చేసి, తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ)కు ఇటీవల కొన్ని సూచనలు చేసింది. రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల తీవ్రతను గుర్తించిన ప్రభుత్వం ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీఎస్‌సీఎస్‌బీ) ఏర్పాటు చేసింది. ఇందులోని అధికారులు నేరాలు జరుగుతున్న తీరును క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నారు. ఈ క్రమంలో ఫిర్యాదు చేసినప్పటికీ సరైన వ్యవస్థ లేకపోవడం వల్ల కొల్లగొట్టిన డబ్బు తిరిగి బాధితుడికి రావడంలేదని గుర్తించారు. అనవసర జాప్యం నివారిస్తే ఫలితం ఉంటుందని టీఎస్‌సీఎస్‌బీ అధికారులు ఆర్బీఐకి సూచించారు. సైబర్ నేరాల నియంత్రణకు జాతీయస్థాయిలో సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్, దీనికి అనుబంధంగా 1930 నంబర్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అక్కడుండే సిబ్బంది బాధితుడి నుంచి వివరాలన్నీ సేకరించి వాటిని సంబంధిత బ్యాంకుకు అందజేస్తారు. బాధితుడి ఖాతా నుంచి ఏ ఖాతాలో డబ్బు జమైందో బ్యాంకు గుర్తించి సదరు లావాదేవీని వెంటనే నిలిపివేయాల్సి ఉంటుంది. బ్యాంకుల మధ్య సమన్వయం లేకపోవడం, అవగాహనా లోపం వంటి వాటివల్ల త్వరగా స్పందించడంలేదు. ఫిర్యాదు వచ్చిన వెంటనే లావాదేవీ నిలిపివేసేందుకు బ్యాంకులు అవసరమైతే ఒక కేంద్రీకృత వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అధికారులు ఆర్బీఐకి సూచించారు. తద్వారా ఏ బ్రాంచి నుంచి డబ్బు పోయింది, ఏ బ్రాంచిలో జమైంది వంటి వివరాలన్నీ క్షణాల్లోనే తెలిసిపోతాయని వారు పేర్కొన్నారు. ప్రతి బ్యాంకు విధిగా పటిష్ఠ సైబర్ భద్రతా ప్రమాణాలు పాటించాలని తాము చేసిన సూచనలను అమలు చేసేందుకు ఆర్బీఐ అంగీకరించిందని టీఎస్‌సీఎస్‌బీ అధికారులు తెలిపారు.

# 'రాక్స్' సక్సెస్.. భారత వాయుసేనలోకి అధునాతన మిస్సైల్



న్యూఢిల్లీ : భారత రక్షణ వ్యవస్థ అమ్ముల పొదిలో మరో అధునాతన ఆయుధం చేరింది. 250 కి.మీ కంటే ఎక్కువ దూరంలోని లక్ష్యాలను ఛేధించగల సామర్థ్యం ఉన్న ఎయిర్-లాంచ్‌డ్ మీడియం రేంజ్ బాలిస్టిక్ మిస్సైల్‌ను వాయుసేన(ఐఏఎఫ్) విజయవంతంగా పరీక్షించింది. 'క్రిస్టల్ మేజ్ 2' లేదా 'రాక్స్'అనే పేరుగల ఈ క్షిపణిని అండమాన్ నికోబర్ దీవులలో గతవారం సుకోయ్-30 ఎంకేఐ ఫైటర్ జెట్ నుంచి ప్రయోగించగా, నిర్దేశిత లక్ష్యాలను విజయవంతంగా ఛేదించింది. ఈ విషయాన్ని రక్షణశాఖ వర్గాలు మంగళవారం ఓ జాతీయ మీడియా సంస్థకు వెల్లడించాయి. ఇజ్రాయెల్ అందించిన సాంకేతికతతో రూపొందించిన ఈ క్షిపణి.. 250 కి.మీ కంటే ఎక్కువ స్ట్రైక్ రేంజ్‌ను కలిగి ఉంటుందని, శత్రువుల దీర్ఘశ్రేణి రాడార్, వాయు రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకోగలదని తెలిపాయి. ఈ క్రిస్టల్ మేజ్ 2 మిస్సైల్, వాయుమార్గం నుంచి ఉపరితలంపైకి ప్రయోగించగల కొత్త తరం క్షిపణులకు ప్రాతినిధ్యం వహిస్తుందని పేర్కొన్నాయి. కార్గిల్ యుద్ధ సమయంలో భారత్ ఎదుర్కొన్న సవాళ్లను ఈ క్షిపణి అధిగమించగలదని, జీపీఎస్ పనిచేయని కఠిన వాతావరణంలోనూ అధిక స్థిరమైన స్థావరాలతోపాటు కదులుతూ ఉండే లక్ష్యాలనూ ఛేదించేలా 'రాక్స్'ను రూపొందించామని వివరించింది. 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా ఈ క్షిపణులను పెద్ద సంఖ్యలో తయారుచేయాలని ఐఏఎఫ్ ప్రణాళికలు రచిస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# సకాలంలో 'ఉపాధి' చెల్లింపులు



అమరావతి :మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు నిర్వహించేందుకు ప్రస్తుతం అనుకూల సమయమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. అన్ని గ్రామాల్లో పెద్దయెత్తున ఉపాధి హామీ పనులు చేపట్టాలని, అలాగే పనులు చేసిన వారికి వేతన చెల్లింపులు వేగవంతంగా చేయాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తాగునీటికి సంబంధించి క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించి సకాలంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్తు సరఫరాకు సంబంధించి ప్రజల నుంచి ఏ విధమైన ఫిర్యాదులు వస్తున్నప్పటికీ వాటిని ఎంత సమయంలో పరిష్కరిస్తుందనే అంశాలను ట్రాన్స్‌కో అధికారులను అడిగి తెలుసుకున్నారు. జలవనరులు, పంచాయతీరాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం కింద సోమవారం 22.59 లక్షల మంది కూలీలకు పని కల్పించినట్లు తెలిపారు. ఈ నెల 9 వరకు వేతనం చెల్లించామన్నారు. రానున్న రోజుల్లో పెద్ద సంఖ్యలో పనులు చేపట్టేందుకు వీలుగా అవసరమైనన్ని షెల్ఫ్ ఆఫ్ వర్క్స్ అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్లకు సూచించారు. విద్యుత్తు సరఫరా పరిస్థితులపై ఎపి జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం రోజుకు సరాసరి 245 నుంచి 250 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగం జరుగుతోందని వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, జలవనరులశాఖ ఇఎన్‌సి నారాయణరెడ్డి, విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ఆర్ కూర్మనాథ్, ఎస్‌పిడిసిఎల్ సిఎమ్‌డి సంతోష్‌రావు, గ్రిడ్ డైరెక్టరు కెవి భాస్కరరావు పాల్గొన్నారు.

# రక్షణ వ్యయంలో భారత్‌ది నాలుగోస్థానం



దిల్లీ: ప్రపంచంలో రక్షణ వ్యయం అత్యధికంగా ఉన్న దేశాల జాబితాలో భారత్ నాలుగో స్థానంలో నిలిచింది. 2023లో మన దేశం ఈ రంగంపై 8,360 కోట్ల డాలర్లు ఖర్చు చేసింది. 91,600 కోట్ల డాలర్ల వ్యయంతో అమెరికా ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉండగా, రెండో స్థానంలో చైనా, మూడో స్థానంలో రష్యా నిలిచాయి. స్టాక్‌హోం అంతర్జాతీయ శాంతి పరిశోధక కేంద్రం (సిప్రి) తాజాగా ఈ మేరకు నివేదిక విడుదల చేసింది. నిరుడు ప్రపంచవ్యాప్తంగా రక్షణ వ్యయం 2,44,300 కోట్ల డాలర్లుగా ఉందని అందులో తెలిపింది. 2022తో పోలిస్తే ఆ మొత్తం 6.8% అధికమని పేర్కొంది. 2009 తర్వాత ఒక ఏడాదిలో రక్షణ వ్యయం ఇంత ఎక్కువ శాతం పెరగడం ఇదే తొలిసారి. వరుసగా తొమ్మిదో ఏడాది ఈ వ్యయంలో పెరుగుదల నమోదైంది. సిప్రి నివేదిక ప్రకారం- భారత రక్షణ వ్యయం 2022తో పోలిస్తే 2023లో 4.2% పెరిగింది. 2014తో పోలిస్తే అది 44% అధికం కావడం గమనార్హం. సిబ్బంది, నిర్వహణ వ్యయాల పెరుగుదలే భారత రక్షణ వ్యయం అధికమవుతుండటానికి ప్రధాన కారణం. 2023 నాటి మొత్తం మిలిటరీ బడ్జెట్‌లో వాటిదే మూడొంతులకు పైగా వాటా. చైనా, పాకిస్థాన్‌లతో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో.. సాయుధ బలగాల సమర సన్నద్ధతను బలోపేతం చేసుకునేందుకు భారత్ ప్రాధాన్యమిస్తోంది. మిలిటరీ వ్యయంలో దాదాపు 22% బడ్జెట్‌ను రక్షణ రంగ కొనుగోళ్ల కోసం కేటాయిస్తోంది. అందులో 75% వాటా దేశీయ కొనుగోళ్లకే వెళ్తుండటం ఆత్మనిర్భరత సాధన దిశగా భారత్ వేస్తున్న అడుగులకు అద్దం పడుతోంది.

**నివేదికలోని మరిన్ని ముఖ్యాంశాలివీ..**

ప్రధానంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఆసియా, ఓషియానా, పశ్చిమాసియాల్లో భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా నిరుడు ప్రపంచవ్యాప్తంగా రక్షణ వ్యయం పెరిగింది. అమెరికా రక్షణ వ్యయం 2022తో పోలిస్తే నిరుడు 2.3% పెరిగింది.

# పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసిన సీఎం



మంగళగిరి : ముఖ్యమంత్రి జగన్ మెడికల్ సీట్లను కూడా వదల్లేదని కేటగిరీల వారీగా విభజించి పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసి సీట్లను అమ్ముకున్నారని యువనేత, మంగళగిరి నియోజకవర్గ కూటమి అభ్యర్థి నారా లోకేశ్ మండిపడ్డారు. మంగళగిరి కొండపనేని టౌన్‌షిప్ వాసులతో ఎన్నికల సందర్భంగా మంగళవారం ఉదయం సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. మెడికల్ సీట్లు అమ్ముకునే విధానానికి స్వస్తి పలుకుతామన్నారు. జగన్ అధికారం చేపట్టిన తరువాత ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చేశానన్నారు. రూ.1200 కోట్ల మేర బిల్లులు చెల్లించపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులలో ఈ పథకం కింద వైద్యం అందిచడం లేదన్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పథకాన్ని ప్రక్షాళనం చేసి పేదలకు మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. గత అయిదేళ్లలో తొమ్మిదిసార్లు విద్యుత్తు ఛార్జీలు పెంచినప్పటికీ కోతలు మాత్రం కొనసాగిస్తూనే ఉన్నారన్నారు. ఆనాడు చంద్రబాబు సోలార్ పవర్ సంస్థలతో యూనిట్ రూ.2.45కు కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంటే..

# రిజల్ట్ తరువాత సీఎం కుర్చీ హుష్ కాకి, హైకమాండ్ వెయిటింగ్, గాలి జనార్దన్ రెడ్డి సంచలనం

న్యూఢిల్లీ : లోక్ సభ ఎన్నిక జోరు ఊపందుకుంది. నేటితో కొన్ని రాష్ట్రాల్లో లోక్ సభ ఎన్నికల ప్రచారానికి తెరపడుతుంది. లోక్ సభ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అనేక ప్రయత్నాలు చేస్తున్నాయి. ఎన్ డీఏ కూటమి, ఇండియా కూటమిలోని పార్టీల అభ్యర్థులు జోరుగా ఎన్నికల ప్రచారం చేస్తున్నాయి. ఇదే సమయంలో మైనింగ్ కింగ్, మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు హోరాహోరీగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నేపథ్యంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యను మార్చే అంశం ఆ రాష్ట్ర రాజకీయాల్లో పదేపదే చర్చనీయాంశమైంది. సిద్ధరామయ్యను సీఎం పదవి నుంచి దించాలని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఎదురు చూస్తున్నారని కర్ణాటక మాజీ మంత్రి, గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై మీడియా అడిగిన ప్రశ్నకు బీజేపీ నాయకుడు గాలి జనార్దన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎవరి దగ్గరా డబ్బులు తీసుకోరని, అందుకే ఆయన్ను సీఎం పదవి నుంచి దించాలని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఎదురు చూస్తున్నారని గాలి జనార్దన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ హైకమాండ్ కు డబ్బులు ఇచ్చే సీఎం కావాలని, కాబట్టి కర్ణాటకలో లోక్ సభ ఎన్నికలు ముగిసిన వెంటనే సిద్ధరామయ్యను సీఎం పదవి నుంచి తప్పించాలని రాహుల్ గాంధీ వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారని గాలి జనార్దన్ రెడ్డి వ్యంగంగా అన్నారు. ఇప్పటి వరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎవరి దగ్గరా డబ్బులు తీసుకోలేదని, ఆయనకు డబ్బులు తీసుకునే అలవాటు కూడాలేదని, అంతే కాకుండా ఎవరు అడిగినా డబ్బు ఇవ్వరని, కానీ కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కు డబ్బులు ఇచ్చే ముఖ్యమంత్రి కావాలని గాలి జనార్దన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ హైకమాండ్‌కు డీకే శివకుమార్ లాంటి ముఖ్యమంత్రి కావాలని, డీకే శివకుమార్‌ను సీఎం చేయాలని రాహుల్ గాంధీ ఎదురుచూస్తున్నారని గాలి జనార్దన్ రెడ్డి ఆరోపించారు. డీకే శివకుమార్ అయితే డబ్బులు బాగా పంపిస్తారని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కు మంచి నమ్మకం ఉందని గాలి జనార్దన్ రెడ్డి ఆరోపించారు. మండ్యలో ఇటీవల జరిగిన సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ పరోక్షంగా సీఎం సిద్దరామయ్యను మారుస్తామని, సీఎం పదవి వేరే వ్యక్తికి ఇస్తామని సందేశాన్ని పంపారని గాలి జనార్దన్ రెడ్డి ఆరోపించారు. కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎక్కువ ఎంపీ సీట్లు కైవసం చేసుకోకుంటే సీఎం సిద్దరామయ్య పదవితో పాటు పలువురు మంత్రుల పదవులు ఊడిపోతాయని కొంతకాలంగా జోరుగా ప్రచారం జరుగుతోంది. లోక్ సభ ఎన్నికల తరువాత తెలంగాణలో కూడా రాజకీయా లు రసవత్తరంగా మారిపోతాయని కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.

# అనపర్తి-దెందులూరు సీట్లకు లింకేటి ? బీజేపీతో టీడీపీ సేఫ్ గేమ్..!




అమరావతి : ఏపీలో అసెంబ్లీ ఎన్నికల వేళ ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో ఏ ఎన్నికల్లో లేని విధంగా ఎన్డీయే కూటమిలో ఈసారి సీట్ల పంపకాలు జరిగాయి. ముఖ్యంగా తాజాగా అనపర్తి, దెందులూరు సీట్ల విషయంలో చెలరేగిన వివాదం టీకప్పులో తుఫానుగా ముగిసింది. అయితే దీని వెనుక ఏం జరిగిందనే దానిపై ఇప్పుడు అన్ని పార్టీల్లోనూ చర్చ జరుగుతోంది. అనపర్తి-దెందులూరు సీట్ల విషయంలో చంద్రబాబు సేఫ్ గేమ్ ఆడారా అన్న వాదన కూడా వినిపిస్తోంది. ఎన్డీయే సీట్ల పంపకాలు ఆలస్యం కావడంతో సహజంగానే చివరి నిమిషంలో కూటమిలో ప్రధాన పార్టీ అయిన టీడీపీపై అనూహ్యంగా ఒత్తిడి పెరిగింది. ముఖ్యంగా బీజేపీకి 10 సీట్లు ఎక్కడ ఇవ్వాలనే విషయంలో చంద్రబాబు-పురందేశ్వరి మధ్య జరిగిన చర్చల్లో అనపర్తిని బీజేపీకి ఇవ్వాలన్న చర్చ వచ్చింది. అయితే ఈ సీటును సోము వీర్రాజుకు కేటాయిస్తారని భావించినా అలా జరగలేదు. ఆయనకు బదులు గత ఎన్నికల్లో పోటీ చేసిన శివకృష్ణంరాజుకు ఇచ్చారు. కానీ అప్పటికే టీడీపీ ప్రకటించిన జాబితాలో చోటు దక్కించుకున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హర్ట్ అయ్యారు. ఐదేళ్లుగా అనపర్తిలో శ్రమించిన తనను కాదని బీజేపీ తరపున పోటీ చేసి గత ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయిన వ్యక్తికి టికెట్ ఎలా ఇస్తారన్న ప్రశ్నను సంధించిన నల్లిమిల్లి జనంలోకి వెళ్లడం మొదలుపెట్టారు. దీంతో అనపర్తి టీడీపీకి ఇచ్చేసి పక్క జిల్లాలో ఉన్న దెందులూరు సీటు తీసుకుని గారపాటి చౌదరికి ఇద్దామనుకున్నారు. కానీ అక్కడ సీనియర్ చింతమనేని ఒప్పుకోలేదు. చివరికి నల్లమిల్లిని బీజేపీలోకి పంపి అనపర్తి టికెట్ ఇచ్చేశారు. అయితే అక్కడే అసలు ట్విస్ట్ ఉంది. ఎన్నడూ లేని విదంగా టీడీపీలో టికెట్ దక్కని నేతను బీజేపీలో పంపి టికెట్ ఇచ్చి మరీ మద్దతివ్వాల్సిన పరిస్దితి చంద్రబాబుకు ఎందుకు వచ్చిందనే ప్రశ్న వచ్చింది. అయితే టీడీపీ అంతర్గత సర్వేల్లో అనపర్తితో పాటు దెందులూరు కూడా ఓడిపోతున్నట్లు తేలింది. అనపర్తి 3-4 శాతం ఓట్లతో పోతుంటే, దెందులూరు భారీ తేడాతో కోల్పోయే పరిస్థితి ఉంది. అటువంటప్పుడు ఈ రెండు సీట్లను బీజేపీకి ఇవ్వలేరు. అందుకే ఉన్నంతలో అవకాశం ఉన్న అనపర్తి సీటును బీజేపీకి ఇచ్చినట్లే ఇచ్చి టీడీపీ నేత నల్లమిల్లిని అక్కడికి పంపి పోటీచేయిస్తున్నారు. తద్వారా బీజేపీకి టికెట్ ఇచ్చి ఓట్లు వేయించలేదన్న అపవాదు భరించాల్సిన అవసరం చంద్రబాబుకు లేకుండా పోయింది. అనపర్తిలో నల్లమిల్లి గెలిస్తే ఆ క్రెడిట్ టీడీపీ ఖాతాలోనే పడుతుంది. ఓడినా పెద్దగా ఇబ్బంది లేదు. అలాగే దెందులూరులో చింతమనేని గెలిస్తే ఇబ్బంది లేదు. ఓడిపోతే నష్టం కూడా లేదు. కానీ బీజేపీ నేత గారపాటి చౌదరికి ఇచ్చి భారీ తేడాతో ఓడిపోతే మాత్రం టీడీపీ ఓట్లు వేయించలేదన్న అవవాదు చంద్రబాబు మోయక తప్పదు. దీంతో చంద్రబాబు సేఫ్ గేమ్ ఆడినట్లు తెలుస్తోంది.

# నామినేషన్ వేయనున్న వైఎస్ జగన్



అమరావతి : రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర నేటితో ముగియనుంది. ప్రస్తుతం ఈ యాత్ర శ్రీకాకుళం జిల్లాలో కొనసాగుతోంది. జిల్లాలోని సారవకోట మండలం అక్కివలస వద్ద జగన్ బస చేశారు. ఈ ఉదయం 9 గంటలకు అక్కివలస నైట్ క్యాంప్ నుంచి బయలుదేరుతారు. ఎచ్చెర్ల, కుశాలపురం, శ్రీకాకుళం బైపాస్, పలివలస, నరసన్నపేట క్రాస్, గట్లపాడు, వంద్రాడ, ఎత్తురాళ్లపాడు, కోటబొమ్మాలి మీదుగా పరశురాంపురం చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటలకు పరశురాంపురం జంక్షన్ వద్ద భోజన విరామం తీసుకుంటారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు పరశురాంపురం నుంచి బయలుదేరుతారు. అక్కవరానికి చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సాయంత్రం 5:30 గంటల వరకు సభ కొనసాగుతుంది. జిల్లాకు చెందిన మంత్రి సీదిరి అప్పలరాజు, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ఇందులో పాల్గొంటారు. వారిని జగన్ పరిచయం చేస్తారు. సభ అనంతరం తాడేపల్లి క్యాంప్ కార్యాలయానికి వెళ్తారు. గురువారం పులివెందులకు బయలుదేరి వెళ్లనున్నారు వైఎస్ జగన్. వైఎస్ఆర్సీపీ అభ్యర్థిగా పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. నామినేషన్ వేసిన అనంతరం పులివెందులలో బహిరంగ సభలో పాల్గొంటారు. రోడ్ షోను నిర్వహిస్తారు. ఉదయం 8:15 నిమిషాలకు గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో కడపకు చేరుకుంటారు. కడప విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో పులివెందులలోని భాకరాపురానికి వస్తారు. 10 గంటలకు పులివెందులలో బహిరంగ సభలో పాల్గొంటారు. 11:25 నిమిషాలకు పులివెందుల మినీ సెక్రెటేరియట్‌లో రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను అందజేస్తారు. మధ్యాహ్నం 1:30 గంటలకు తాడేపల్లి క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు.

# కేసీఆర్‌తో టచ్‌లో ఉన్న కాంగ్రెస్ ముఖ్యులెవరు..!



హైదరాబాద్ : తెలంగాణలో ఎన్నికల రాజకీయం కొత్త టర్న్ తీసుకుంది. కేసీఆర్ వర్సస్ రేవంత్ మధ్య ఈ ఎన్నికల యుద్ధం ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ తమ వైపు ఆకర్షించే ప్రయత్నం చేస్తుంటే...కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేసారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతాయనే సంకేతాలు ఇచ్చారు. తెలంగాణ లో బీజేపీ ఆలోచనల పైనా సందేహాలు వ్యక్తం చేసారు. కాంగ్రెస్ నుంచి తనతో టచ్ లో ఉన్నారని కేసీఆర్ చెబుతున్న నేతలు ఎవరు.

**టచ్ లో కాంగ్రెస్ నేతలు :** తమతో కాంగ్రెస్ పార్టీకి చెందిన 25 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పలం కలకలం రేపుతోంది. బీఆర్ఎస్‌తో చేతులు కలిపేందుకు 25, 26 మంది రెడీగా ఉన్నామని తమ పార్టీ నేతలతో చెప్తున్నారని కేసీఆర్ పేర్కొన్నారు. తాజాగా ఒక టీవీ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. బీజేపీఎల్పీ లీడర్ మహేశ్వర్‌రెడ్డి రెండు లేదా మూ డు రోజులకోసారి వచ్చి స్టేట్‌మెంట్ ఇస్తున్నారని గుర్తు చేసారు. మూడు నెలల్లో ఈ ప్రభుత్వం పోతది, డబుల్ ఇంజిన్ సర్కారు వస్తది అని లక్ష్మణ్ స్టేట్‌మెంట్ ఇవ్వటం పైన కేసీఆర్ వ్యాఖ్యానించారు.


**బీఆర్ఎస్ కు ఆఫర్ :** ముఖ్యమంత్రే మారుతారని ప్రచారం జరుగుతుంటే..ఒక్కరోజు కూ డా సీఎం ఖండించలేదని కేసీఆర్ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ ఏదో కార్యక్రమానికి హైదరాబాద్ వస్తే, ఆప్ బడే భాయ్ హై, మై చోటే భాయ్ హై అనటం పైన కేసీఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్ వ్యాఖ్యలతో కాంగ్రెస్ లో కొందరిలో అనుమానాలు మొదలయ్యాయని కేసీఆర్ చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్‌లో ఉన్న కొందరు మీరు, మేము కలిసి గవర్నమెంట్ ఫామ్ చేద్దామని తమ నేతల వద్దకు ప్రతిపాదనలు వచ్చాయని కేసీఆర్ చెప్పుకొచ్చారు. ఆ సమచారం తనకు వచ్చిందన్నారు. అయితే, ఎవరనేది చెప్పేందుకు కేసీఆర్ నిరాకరించారు.

**రేవంత్ వర్సస్ కేసీఆర్ :** కేసీఆర్ సభల్లోనే చేసిన ఇదే తరహా వ్యాఖ్యల పైన రేవంత్ ఘాటుగా స్పందించారు. తాను జానారెడ్డి, జైపాల్ రెడ్డిని కాదని..తమ పార్టీ ఎమ్మెల్యేలను ఎలా కాపాడుకోవాలో తనకు తెలుసని చెప్పుకొచ్చారు.

# ఉదయగిరి వైసీపీకి బిగ్ షాక్ .. కీలక నేత రాజీనామా.. టీడీపీలో చేరిక

అమరావతి :ఉదయగిరి వైసీపీకి బిగ్ షాక్ .. కీలక నేత రాజీనామా.. టీడీపీలో చేరిక పార్టీ కీలక నేత గుడ్ బై చెప్పారు. నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఏపీలో ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో పార్టీల్లోని అసంతృప్తులు రాజీనామా చేసి ప్రత్యర్ధి పార్టీల్లో చేరిపోతున్నారు. ఈ క్రమంలోనే వైసీపీపై గత కొంత కాలంగా అసంతృప్తిగా ఉన్న రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. మంగళగిరి కొండపనేని టౌన్ షిప్ లో ఎన్నికల ప్రచారంలో ఉన్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టీడీపీ చేరారు. సీఎం జగన్మోహనరెడ్డి విధానాలు నచ్చక తాను తన పదవికి రాజీనామా చేసినట్లు చిరంజీవి రెడ్డి తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని పోలీస్ సంక్షేమానికి కృషి చేస్తారని నమ్మి తాను టీడీపీలో చేరుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా లోకేష్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. లోకేష్ మాట్లాడుతూ .. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసులు అన్ని విధాలుగా నష్టపోయారని అన్నారు. కొందరు ఉన్నతాధికారులు తమ వ్యక్తిగత స్వార్ధం కోసం వ్యవస్థను పణంగా పెట్టి జగన్ కు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. తాము అధికారంలోక వచ్చిన తర్వాత బకాయిలన్నీ చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

# రువాండా బిల్లుకు బ్రిటన్ ఆమోదం.. ఐరాస ఆందోళన



న్యూఢిల్లీ : బ్రిటన్‌లో రిషి సునాక్ ప్రభుత్వం సరికొత్త బిల్లును ఆమోదించింది. ఈ బిల్లుతో అక్రమ వలసలకు అట్టుకట్ట వేసినట్టైంది. వివాదాస్పద రువాండా బిల్లుకు బ్రిటన్ పార్లమెంటు ఆమోదం తెలిపింది. దీనిని సమర్థించుకున్న ప్రధానమంత్రి రిషి సునాక్ అక్రమ వలసదారులను ఆఫ్రికా దేశానికి తరలించేందుకు ఏదీ అడ్డు కాదన్నారు. అంతర్జాతీయ వలసల నిర్వహణలో ఇదో మైలురాయని తెలిపారు. బ్రిటన్ రాజు ఆమోదం తర్వాత ఇది చట్టరూపం దాల్చనుంది. బ్రిటన్‌కు వచ్చే అక్రమ వలసదారులను నిరోధించేందుకు ఈ రువాండా బిల్లును ప్రవేశపెట్టినట్లు రిషి సునాక్ తెలిపారు. దీంతో వలసదారులను దోపిడీకి గురిచేసే క్రిమినల్ గ్యాంగ్‌ల కార్యకలాపాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. ఇకనుంచి దేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించినవారు ఇక్కడ ఉండేందుకు తాజా చట్టం అంగీకరించదని.. ఇక మా దృష్టంతా వారిని విమానాల్లో తరలించడం పైనే ఉంటున్నారు. బ్రిటన్‌లోకి అక్రమ వలసలు పెరుగుతున్నట్లు ప్రభుత్వ నివేదికల్లో తేలాయి. 2022లోనే 45 వేల మంది వచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలోనే భద్రతా రువాండా బిల్లును బ్రిటన్ రూపొందించింది. వలసదారుల్ని తరలించేందుకు ఆఫ్రికా దేశం సురక్షితంగా పేర్కొంటూ బిల్లుకు ఆమోదం తెలిపింది. తద్వారా అక్రమంగా వచ్చేవారిని 6,400 కి.మీ. దూరంలో రువాండాకు తరలిస్తారు. రాజధాని కిగాలిలో ఏర్పాటు చేసిన శరణార్థి శిబిరాల్లో ఉంచుతారు. ఇందుకోసం ఏప్రిల్ 2022లోనే బ్రిటన్ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. వలసదారులకు మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు ఆ దేశానికి ఇప్పటివరకు 290 మిలియన్ల పౌండ్లను చెల్లించింది. త్వరలో మరో 50 మిలియన్ పౌండ్లను చెల్లించనున్నట్లు సమాచారం. అక్కడే బ్రిటన్‌లో ఆశ్రయం కోరుకునే వారి దరఖాస్తులను పరిశీలిస్తారు. ఇదిలా ఉంటే అక్రమ వలసదారులను ఆఫ్రికా తరలించే అంశంపై బ్రిటన్ విపక్షాల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఐక్యరాజ్యసమితి కూడా తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. ఆశ్రయం కోరుకునేవారిని రువాండా తరలించేందుకు చేస్తున్న ప్రయత్నాలను బ్రిటన్ పునఃపరిశీలించాలని సూచించింది. ఇలా చేయడం చట్టవిరుద్ధమని ప్రపంచవ్యాప్తంగా ప్రమాదకర పరిస్థితులకు దారి తీస్తుందని హెచ్చరించింది.

# అమెరికా వైదొలగితే.. ప్రపంచానికి ఎవరు నాయకత్వం వహిస్తారు?: బైడెన్



వాషింగ్టన్: నవంబరులో జరగబోయే అధ్యక్ష ఎన్నికల కోసం అమెరికా లో ప్రచారం క్రమంగా ఊపందుకుంటోంది. ఫ్లోరిడాలో మంగళవారం జరిగిన ప్రచార సభలో డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచాధినేతగా అమెరికా ఉండాల్సిన అవసరం లేదని తన ప్రత్యర్థి, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ వాదిస్తున్నారని ఆరోపించారు. ఒకవేళ అదే జరిగితే ప్రపంచానికి ఎవరు నాయకత్వం వహిస్తారని తన మద్దతుదారులను ప్రశ్నించారు.

**యావత్ ప్రపంచం కోరుకుంటోంది..**

ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు తన గెలుపును కోరుకుంటున్నాయని బైడెన్ అన్నారు. జీ7, జీ20 వంటి అంతర్జాతీయ వేదికలపై ఆయా దేశాధినేతలు తన దగ్గరకు వచ్చి 'మీరే గెలవాలి' అని తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తున్నట్లు తెలిపారు. తద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం నిలబడుతుందని వారు భావిస్తున్నారని పేర్కొన్నారు. యావత్ ప్రపంచం అమెరికావైపే చూస్తోందన్నారు. ఎవరు గెలుస్తారనే అంశం కంటే.. ఈ ఎన్నికలు ఎలా జరగనున్నాయనే దానిపైనే అందరూ దృష్టి సారించారని తెలిపారు.

**500 మి.డాలర్ల విరాళాలు..**

తన ప్రచారం అద్భుతంగా ముందుకెళ్తోందని బైడెన్ తెలిపారు. ఇప్పటి వరకు తమకు 500 మిలియన్ల డాలర్లకు పైగా విరాళాలు వచ్చాయని పేర్కొన్నారు. వీటిని 16 లక్షల మంది దాతలు అందించారని వెల్లడించారు. వీరిలో 97 శాతం మంది 200 డాలర్లకు దిగువనే ఇచ్చారని చెప్పారు.

**పోల్స్‌లో మనకే అనుకూలం..**

అనేక సర్వేల్లో ట్రంప్ కంటే తానే ముందున్నానని బైడెన్ అన్నారు. "ఇప్పటి వరకు వెలువడిన 23 జాతీయ స్థాయి పోల్స్‌లో పదింటిలో నేనే ముందున్నాను. ట్రంప్ ఎనిమిదింటిలో ఆధిక్యంలో ఉన్నారు. ఐదింటిలో టై అయ్యింది. కచ్చితంగా పరిస్థితులు మనకే అనుకూలంగా ఉన్నాయి. మార్కెట్ పోల్‌లో ఎనిమిది పాయింట్లు ఎగబాకాం. ఎకెలన్ పోల్‌లో ఏడు పాయింట్లు మెరుగయ్యాం. మార్టిస్ట్ పోల్‌లో మూడు పాయింట్లు పెరిగాయి" అని బైడెన్ తన మద్దతుదారులకు వివరించారు.

# వాలంటీర్ల రాజీనామాలపై ఏపీ హైకోర్టులో సంచలన తీర్పు !



అమరావతి : వాలంటీర్ల రాజీనామాలపై ఏపీ హైకోర్టులో సంచలన ప్రకటన చేసింది. ఏపీలో వాలంటీర్ల రాజీనామాలు ఆమోదించ వద్దని దాఖలైన పిటిషన్ పై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్ బైసీవై పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ వేశారు. దీంతో పిటిషనర్ తరఫున న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించిన వాలంటీర్లు రాజీనామా చేయటం వెనుక దురుద్దేశం ఉంది%ొ%. వాలంటీర్లు ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉండాలని ఈసీ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ బూత్ లో కి వెళ్ళే వరకు ఓటర్లను ప్రభావితం చేసేందుకు పార్టీలు ప్రయత్నాలు చేస్తాయి కదా అని పేర్కొన్న కోర్టు%ొ% చివరికి పోలింగ్ బూత్ లోకి వెళ్ళిన తర్వాత మాత్రం ఓటు ఎవరికి వేయాలి అనేది మాత్రం ఓటర్ దే తుది నిర్ణయం కదా అని తెలిపింది. ఈ తరుణంలోనే వాలంటీర్లు రాజీనామా లు ఆమోదించకుండా ఆదేశాలు ఇవ్వాలని దాఖలైన పిటిషన్ పై విచారణ రేపటికి వాయిదా వేసింది ఏపీ హైకోర్టు.

# పెరుగుతున్న భారత్ క్షిపణి శక్తి.. ప్రమాదంలో చైనా, పాకిస్థాన్



అమరావతి : భారత్ తన క్షిపణి శక్తిని నిరంతరం పెంచుకుంటోంది. దేశం తన సైనిక సామర్థ్యాలను పటిష్టం చేసుకుంటోంది. కొత్త క్షిపణులను పరీక్షిస్తోంది. కాగా, ఆ దేశం మరో కొత్త బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించింది. ఈ క్షిపణి 250 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్న లక్ష్యాన్ని ఛేదించగలదు. మంగళవారం జరిగిన క్షిపణి ప్రయోగంలో అది తన ప్రమాణాలన్నింటినీ చేరుకుంది. అండమాన్, నికోబార్ దీవులలో భారత వైమానిక దళం పరీక్షించిన క్షిపణి ఇజ్రాయెల్ మూలం క్రిస్టల్ మేజ్ 2 ఎయిర్-లాంచ్ బాలిస్టిక్ క్షిపణి. దీనిని రాక్స్ అని కూడా అంటారు. అండమాన్, నికోబార్‌లో టెస్ట్ ఫైరింగ్‌కు సన్నాహాలు జరిగాయి. భారత వైమానిక దళం ఇప్పుడు మేక్ ఇన్ ఇండియా ద్వారా పెద్ద సంఖ్యలో ఇజ్రాయెల్ క్షిపణులను కొనుగోలు చేయడానికి యోచిస్తోంది. ఎందుకంటే ఇది ప్రత్యేకమైన సామర్థ్యాన్ని అందిస్తుంది. ఈ క్షిపణిని భారత వైమానిక దళం %ాబ%-30 యుద్ధ విమానం నుండి ప్రయోగించింది. ఈ క్షిపణి పైకి వెళ్లి ఆపై అధిక వేగంతో లక్ష్యం వైపు కదులుతుంది. మంగళవారం నాటి క్షిపణి ప్రయోగంలో అది తన ప్రమాణాలన్నింటిని అందుకుంది. గతంలో కూడా భారత్ ఎన్నో అధునాతన క్షిపణులను విజయవంతంగా పరీక్షించింది. క్రిస్టల్ మేజ్ 2 అనేది ఒక విస్తారిత స్టాండ్-ఆఫ్ రేంజ్ ఎయిర్-టు-సర్ఫేస్ క్షిపణి. భారత వైమానిక దళం సుదూర-శ్రేణి రాడార్లు, భారత శత్రువుల వాయు రక్షణ వ్యవస్థల వంటి అధిక-విలువ స్థిరమైన,

# Pune civic body to conduct mass deworming campaign on Feb 13

